www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 16 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు బుధవారం ఆగస్ట్ 26, 2026 పేజీలు:12 వెల.10/-

**ఇందిరమ్మ ఇళ్లు..**

**ఫైనల్ బిల్లులు విడుదల**



2లో

**తెలంగాణలో పెట్టుబడులు..**

**జపాన్ కంపెనీలకు మంత్రి ఆహ్వానం**




2లో



## మూసీ ఫేజ్-2కు త్వరగా

# టెండర్లు పిలవాలి

- మూసీ ప్రాజెక్టు ఫేజ్--2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని సూచించారు.
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని ఆదేశించారు.
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని సూచించారు.
- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం పేర్కొన్నారు.
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని ఆదేశించారు.
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సూచించారు.

హైదరాబాద్:
మూసీ ప్రాజెక్టు ఫేజ్-2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం సూచించారు.

## కొండా సురేఖపై చర్యలకు

# రంగం సిద్ధం!

- మంత్రి కొండా సురేఖపై చర్యలకు క్రమశిక్షణ కమిటీ సిఫారసు
- టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు 6 పేజీల నివేదిక
- పదేపదే తప్పులు చేస్తున్నారు.. పార్టీకి నష్టం జరుగుతుందని కమిటీ వ్యాఖ్య
- కుటుంబ సభ్యుల వ్యాఖ్యలను నియంత్రించలేకపోతున్నారంటూ కమిటీ అభ్యంతరం
- నివేదిక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డితో మల్లురవి భేటీ
- పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందే: రేవంత్‌రెడ్డి
- కుమార్తె సుస్మితా పటేల్ వ్యాఖ్యలతో కొత్త వివాదం
- వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదన్న కొండా సురేఖ
- అయినప్పటికీ చర్యలకే కమిటీ మొగ్గు

2లో..



హైదరాబాద్:
సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో క్రమశిక్షణ కమిటీ మంత్రిపై చర్యలకు సిపారసు చేసింది. ఈ రోజు (మంగళవారం) టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు ఆరు పేజీల నివేదికను అందించింది. నివేదికలో.. "కొండా సురేఖ పదే పదే తప్పులు చేస్తున్నారు. గతంలో కూడా కీలక వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కుటుంబసభ్యులను కంట్రోల్ చేయలేకపోతున్నారు. సురేఖపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే నష్టం" అని తెలిపింది.
మరికాసేపట్లో సీఎం రేవంత్ రెడ్డితో మల్లురవి భేటీ కానున్నారు. సీఎం రేవంత్‌ను కలిసి నివేదికలోని అంశాలు వివరించనున్నారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ ఏ నిర్ణయం తీసుకోనుందా అని ఉత్కంఠ నెలకొంది. కాగా ఈ అంశంపై ఇదివరకే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'కొండా సురేఖ అంశం క్రమశిక్షణా కమిటీ పరిధిలో ఉంది. పార్టీ అంతర్గత అంశాలపై మీడియా ముఖంగా మాట్లాడను. తీసుకునే నిర్ణయాలకు మేము అందరం కట్టుబడి ఉన్నాం. ఆ నిర్ణయాన్ని అందరూ అంగీకరించాల్సిందే' అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కమిటీ సైతం మంత్రిపై చర్యలకు సిపారసు చేసింది.

## మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?: కిషన్‌రెడ్డి

» భారత వ్యతిరేకితో భేటీకి కారణమేంటి?
» రేవంత్ అమెరికా పర్యటనపై కిషన్‌రెడ్డి విమర్శలు
» కేంద్ర అనుమతి లేకుండానే పర్యటన: కిషన్‌రెడ్డి
» విదేశీ పర్యటనకు రాజకీయ రంగు పులమొద్దు: కిషన్‌రెడ్డి

దిల్లీ:
అమెరికా పర్యటన అంశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియాలో సమావేశంలో ఆయన మాట్లాడారు.



2లో..



2లో

## పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణ..

## బిహార్‌లో ఉద్రిక్తత

బిహార్‌లో విద్యార్థుల నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) 70వ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ.. దానిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు రోడ్డెక్కారు. పట్నాలోని గాంధీ మైదాన్ నుంచి సీఎం సమ్రాట్ చౌధరీ నివాసం వైపు ర్యాలీ చేపట్టారు.



## 5 రాష్ట్రాల ఎన్నికల వేళ

## బీజేపీకి డబుల్ ఛాలెంజ్

- రిజర్వేషన్లపై మళ్లీ వేడెక్కిన రాజకీయం
- అగ్రవర్ణాలు ఓ వైపు.. దళిత, ఓబీసీలు మరోవైపు
- రిజర్వేషన్లపై విపక్షాల పోరాటం ముమ్మరం
- 2024 ప్రభావంతో బీజేపీకి మరోసారి టెన్షన్
- అగ్రవర్ణాలు, దళిత-ఓబీసీలను సంతృప్తిపరచడం కష్టమే

2లో

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా అసెంబ్లీ ఎన్నికల వేళ రిజర్వేషన్ల అంశం మరోసారి రాజకీయంగా వేడెక్కింది. ఓబీసీ జనగణన, రిజర్వేషన్ల పరిధి పెంపునకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ వంటి విపక్షాలు మద్దతు ఇస్తుండగా, అగ్రవర్ణాల వర్గాలు రిజర్వేషన్లలో మార్పులు చేయాలని, అవసరమైతే వాటిని రద్దు చేసి ఆర్థిక ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి.



## దీక్ష విరమింపజేసిన

## రాంచందర్ రావు

హైదరాబాద్:
రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు దీక్ష విరమింపజేశారు. రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ నిమ్మరసం ఇచ్చి ఆయనతో దీక్ష విరమింపజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ..బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఫీజు బకాయి -బీజేపీ లడాయి పేరుతో నిరాహార దీక్ష చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన (మంగళవారం) దీక్ష విరమింపజేశారు.
కాగా నిన్నటి నుంచి ఎటువంటి ఆహారం తీసుకోకపోవడంతో రాంచదంర్ రావు ఆరోగ్యం క్షీణించిందన వైద్యులు తెలిపారు. బీపీ డౌన్ అయిందంటున్న గ్లూకోజ్ ఎక్కించుకోవాలి అంటూ రాంచందర్ రావుకి వైద్యులు సూచన చేశారు. అయినప్పటికీ రాంచందర్ రావు దీక్ష కొనసాగించారు. అనంతరం మద్యాహ్నం సమయంలో దీక్ష విరమింపజేశారు.

## హైదరాబాద్‌లో 12 మంది

# నకిలీ వైద్యుల అరెస్ట్



హైదరాబాద్:
నకిలీ ధ్రువపత్రాలతో వైద్యులుగా చలామణి అవుతోన్న 12 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 12 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని పెద్ద ఎత్తున సెలైన్ బాటిళ్లు, బీపీ పరికరాలు, సర్జికల్ కత్తెరలు మందులను స్వాధీనం చేసుకున్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

» 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు
» ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
» విద్యార్థుల కోసం 48 గంటల దీక్షకు బీజేపీ మద్దతు
» న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం


02

హైదరాబాద్:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు.



## "సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు"

హైదరాబాద్:
రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణం, అటవీ అనుమతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అవసరాల కోసం దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. (మంగళవారం )జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



మిగతాది 2లో

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 26, 2026
www.trinetnews.com

# కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధం!

మొదటిపేజీ తరువాయి

**అసలు వివాదం ఏంటి?**

ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ అభ్యంతకరంగా మాట్లాడారు. 'సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సంస్కృతి అబ్బలేదు. టీడీపీ నుంచి వచ్చిన వారిపై ప్రేమ కురిపిస్తున్నారు. రాష్ట్రంలో పచ్చ కాంగ్రెస్ మాత్రమే నడుస్తోంది. అచ్చ కాంగ్రెస్‌కు స్థానం లేకుండా చేస్తున్నారు. ఎప్పుడూ ఏం మాట్లాడతారో సీఎంకు తెలియదు. సంగారెడ్డికి వెళ్లినపుడు జగ్గారెడ్డి విషయంలో అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పిన సీఎం.. పరకాలలో రేవూరి ప్రకాశ్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఎలా కోరతారు' అని ప్రశ్నించారు

ఎమ్మెల్యే టికెట్లు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుంది తప్పితే సీఎం కాదన్నారు. తాము కాంగ్రెస్ అధిష్టానాన్ని, సోనియా, రాహుల్, ప్రియాంకలను గౌరవిస్తామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సభ్యులు ఎవరూ ఆనందంగా లేరన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని మరియపురం శివారులోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడారు.

**కొండా సురేఖ వివరణ**

కాగా ఈ వివాదంపై ఇదివరకే కొండా సురేఖ వివరణ ఇచ్చారు. ఈ మేరకు అధికారిక లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో మంత్రి స్పందిస్తూ.. 'సుష్మిత చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలు. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఒక స్వతంత్ర వ్యక్తిగా ఆమె తన అభిప్రాయాలను పంచుకున్నారు. అంతేకానీ ఆ వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా నియమావళిపై నాకు పూర్తి గౌరవం ఉంది. ఈ నేపథ్యంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ నాకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి'అని కొండా సురేఖ కోరారు. అయినప్పటికీ క్రమశిక్షణ కమిటీ ఆమెపై చర్యలకే సిపారసు చేసింది.

# మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

"కేంద్రం అనుమతి రాకుండానే రేవంత్‌రెడ్డి ఆదరాబాదరాగా అమెరికా పర్యటన చేపట్టారు. అర్హతలేని వ్యక్తులను సీఎం తన పర్యటనలో కలవాలని నిర్ణయించుకున్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. యూఎస్ పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించడం సరికాదు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అమెరికా పర్యటనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. గతంలో మరి కొందరు సీఎంల విదేశీ పర్యటనలకూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. సొంత పార్టీ సీఎంలకు కూడా అనుమతి ఇవ్వని సందర్భాలు ఉన్నాయి. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు.. వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశాంగశాఖ పరిశీలిస్తుంది.

మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది. పాక్‌కు అనుకూలంగా ఉంటూ మన దేశంపై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ. భారత ప్రధాని మోదీని ఆయన గతంలో దూషించారు. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకునే పండుగలపై ఆంక్షలు విధించారు. అలాంటి వ్యక్తిని కలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. భారత వ్యతిరేకితో రేవంత్ భేటీ ఎందుకు? కేవలం పరిపాలనా పరమైన కారణాలతోనే విదేశాంగశాఖ రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తన స్థాయికి తగిన వారితో చర్చించాలి. విదేశాలకు సీఎం వెళ్లకుండా కూడా పెట్టుబడులు సాధించవచ్చు. అధికారులను పంపించి కూడా పెట్టుబడులు, ఒప్పందాలు సాధించవచ్చు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణ.. బిహార్‌లో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

బారికేడ్లను దూకిన విద్యార్థులను పోలీసులు నిలువరించేందుకు యత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. జల ఫిరంగులను ప్రయోగించారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

పోటీ పరీక్షలు, నియామకాలకు సంబంధించిన వివిధ డిమాండ్లపై పట్నాలో విద్యార్థులు, ఉద్యోగార్థులు కొన్ని రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ర్యాలీ నిర్వహించారు. సంబంధిత డిమాండ్లపై సోమవారమే విద్యార్థి ప్రతినిధులతో అధికారులు చర్చలు జరిపారు. అయితే.. ముఖ్యమంత్రి లేదా విద్యాశాఖ మంత్రితో చర్చలకు అనుమతించాలని విద్యార్థి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ పరిణామాల నడుమ.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు 'విద్యార్థి సహాయోగ శిబిరం' పేరుతో నెలవారీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ప్రతి నెలా నాలుగో మంగళవారం విద్యాసంస్థల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తామని, విద్యార్థులు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా 1100 హెల్ప్‌లైన్ నంబరు ద్వారా ఫిర్యాదులను నమోదు చేయొచ్చని తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి

సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు.. ఫైనల్ బిల్లులు విడుదల

**హైదరాబాద్:**

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు విడుదల అయ్యాయి. మార్చి వరకు ఇళ్లు పూర్తయిన 16 వేల లబ్ధిదారులకు బిల్లులను అధికారులు విడుదల చేశారు. రూ.185 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్ర నిధులు రాకపోవడంతో రాష్ట్ర నిధుల నుంచి చెల్లింపు చేసింది. ఎల్లుండి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయి.



# 5 రాష్ట్రాల ఎన్నికల వేళ బీజేపీకి డబుల్ ఛాలెంజ్

ఈ నేపథ్యంలో బీజేపీకి అటు అగ్రవర్ణాలను, ఇటు దళితులు, ఓబీసీలను ఒకేసారి సంతృప్తిపరచడం కష్టంగా మారింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగం, రిజర్వేషన్ల అంశం బీజేపీకి నష్టం కలిగించిన నేపథ్యంలో ఇప్పుడు అదే అంశం మరోసారి పార్టీకి రాజకీయంగా ఇరుకునపెట్టే పరిస్థితిగా మారింది.

కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సహా విపక్షాలు కులగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని, రిజర్వేషన్ల పరిధిని పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు అగ్రవర్ణ వర్గాలకు చెందిన యువత, సామాజిక సంస్థలు రిజర్వేషన్ వ్యవస్థలో మార్పులు చేయాలని, అవసరమైతే దాన్ని తొలగించి ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ప్రారంభమైన 'రిజర్వేషన్ సంస్కరణ సత్యాగ్రహం' లక్నోకు కూడా విస్తరించింది.

**బ్రజేశ్ పాఠక్‌ను కలిసిన ఆందోళనకారులు**

ఈ ఉద్యమంలో పాల్గొంటున్న హర్ష్ దూబే తదితరులు ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాఠక్‌ను కలిశారు. వారి డిమాండ్లను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వారు కుల ఆధారిత రిజర్వేషన్లను తొలగించి ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని, ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ నిబంధన తీసుకురావాలని, ప్రస్తుత రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని కోరుతున్నాయి. యూజీసీ తీసుకొచ్చిన దళిత, ఓబీసీ విద్యార్థులపై వివక్షను నిరోధించే నిబంధనలను కూడా తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బ్రజేశ్ పాఠక్ ఆందోళనకారులతో మాట్లాడటంతో కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీ, చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీ బీజేపీపై విమర్శలు ప్రారంభించాయి. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ రిజర్వేషన్ సంస్కరణ పేరుతో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి కూడా ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తారు. చంద్రశేఖర్ ఆజాద్ మాత్రం రిజర్వేషన్ వ్యవస్థలో ఎలాంటి మార్పునూ అంగీకరించబోమని హెచ్చరించారు. దీంతో రిజర్వేషన్ల అంశం బీజేపీకి ఒకవైపు అగ్రవర్ణ ఓటర్ల అసంతృప్తి, మరోవైపు దళిత-ఓబీసీ ఓట్లపై ప్రభావం అనే ద్వంద్వ సవాలుగా మారింది.

**బీజేపీకి ఇది కొత్త సవాలు కాదు**

రిజర్వేషన్ల అంశం బీజేపీకి కొత్త సవాలు కాదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రాజ్యాంగం, రిజర్వేషన్ల అంశాలను ప్రధానంగా ప్రస్తావించడంతో విపక్షాలు బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందనే ప్రచారం చేశాయి. బీజేపీ ఈ ఆరోపణలను ఖండించినప్పటికీ ఉత్తరప్రదేశ్‌లో పార్టీ 29 లోక్‌సభ స్థానాలను కోల్పోయింది.

మహారాష్ట్ర, హరియాణా, బిహార్‌లోనూ ఎన్డీయేకు నష్టం జరిగింది. ఎన్నికల అనంతరం బీజేపీ సమీక్షలో రాజ్యాంగం-రిజర్వేషన్ అంశంపై విపక్షాలు నిర్మించిన ప్రచారం దళిత, ఓబీసీ ఓట్లపై ప్రభావం చూపిందనే అభిప్రాయం వ్యక్తమైంది. అంతకుముందు 2015 బిహార్ ఎన్నికల సమయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లను సమీక్షించాలన్న వ్యాఖ్య కూడా బీజేపీకి రాజకీయంగా ఇబ్బంది కలిగించింది.

ఇప్పుడు బీజేపీ ముందున్న అసలు సమస్య అగ్రవర్ణ, ఓబీసీలు, దళితులను ఒకే రాజకీయ కూటమిలో కొనసాగించడం. గత దశాబ్దంలో బీజేపీ అగ్రవర్ణాలతో పాటు నాన్-యాదవ్ ఓబీసీలు, నాన్-జాటవ్ దళితులను తనవైపు తిప్పుకుని విస్తృత సామాజిక ఆధారం నిర్మించుకుంది. అయితే రిజర్వేషన్లపై అగ రవర్ణ వర్గాల డిమాండ్లకు అనుకూలంగా అడుగు వేస్తే దళిత, ఓబీసీ ఓటర్లు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఎలాంటి మార్పు చేయకపోతే సంప్రదాయ సవర్ణ ఓటు బ్యాంకులో అసంతృప్తి పెరగవచ్చు. అందుకే ఎన్నికల ముందు రిజర్వేషన్ల అంశం బీజేపీకి 2024 తరహాలో మరోసారి

# "సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు"

మొదటిపేజీ తరువాయి

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ ప్రక్రియలపై సమగ్రంగా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారని, నిధుల కొరత కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు పనులూ నిలిచిపోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి. నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత అవసరాలకు దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే తొలి విడతలో సుమారు రూ.1,056 కోట్లు, అనంతరం మరో రూ.1,500 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత పెండింగ్ ప్రక్రియలను రాబోయే నెల నుంచి నెలన్నర వ్యవధిలో గణనీయంగా పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన ప్రతిపాదనలు, అవార్డులు, టోకెన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

"మీరు ప్రక్రియ పూర్తి చేయండి... టోకెన్లు సమర్పించండి. డబ్బులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు" అని మంత్రి స్పష్టం చేశారు. పీడీ ఖాతాలో కాదు...ప్రభుత్వం నిధులు విడుదల చేసి జిల్లా ఖాతాలకు పంపించడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించరాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. డబ్బులు కలెక్టర్ పీడీ ఖాతాలోనో, మరో ప్రభుత్వ ఖాతాలోనో ఉండిపోతే నిధులు విడుదల చేసిన ప్రయోజనం ఏముంటుంది? భూమి కోల్పోయిన రైతు, నిర్వాసిత కుటుంబం చేతికి పరిహారం చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు" అని స్పష్టం చేశారు.

జిల్లా, భూసేకరణ కార్యాలయాలకు చేరిన నిధులను అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వెంటనే బదిలీ చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ప్రభుత్వ విజయాన్ని ఖాతాల్లో ఉన్న నిధులతో కాకుండా భూములు కోల్పోయిన వారికి వాస్తవంగా అందిన పరిహారంతోనే కొలుస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు 40 వేల ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని, ఇందుకు సుమారు రూ.6,150 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,000 కోట్లకు పైగా నిధులు వివిధ భూసేకరణ కార్యాలయాలు, జిల్లా ఖాతాల్లో వివిధ దశల్లో ఉండి పంపిణీ కావాల్సి ఉందని సమీక్షలో వెల్లడైంది.

**రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణకే కేటాయించండి**

ప్రతి జిల్లా కలెక్టర్ రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణ పురోగతిని వ్యక్తిగతంగా సమీక్షించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూసేకరణ అధికారులు, నీటిపారుదల ఇంజినీర్ల మధ్య తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.చీఫ్ ఇంజినీర్లు కూడా తమ బాధ్యతను కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం చేసుకోకుండా, భూసేకరణ నుంచి ఆర్అండ్ఆర్, అటవీ అనుమతుల వరకు ప్రతి అంశంలో చొరవ చూపాలని సూచించారు.

అవార్డులు పూర్తయిన వెంటనే మ్యుటేషన్, ఎన్‌కంబ్రెన్సుల తొలగింపు, సేకరించిన భూమిని అధికారికంగా నీటిపారుదల శాఖకు అప్పగించడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు,

# తెలంగాణలో పెట్టుబడులు.. జపాన్ కంపెనీలకు మంత్రి ఆహ్వానం

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కంపెనీలు ముందుకు రావాలని శక్తి మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆహ్వానించారు. జపాన్ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తే అవసరమైన సహకారం, మార్గదర్శకత్వాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. తెలంగాణలో జపాన్ కంపెనీల పెట్టుబడులు సురక్షితంగా, లాభదాయకంగా ఉండేలా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒసాకాలో ఝుతీవవతీ జశీఅంబశ్రీఓ వ్యవస్థాపకుడు, సీఈఓ రోహిత్ రావు నిర్వహించిన 'హవజవతీఖుస్త్రఅఅస్త్ర ×అఎఖుఅ ఖుశ్రీవత్' ఇండియా-జపాన్ వర్క్‌ఫోర్స్ రౌండ్‌టేబుల్‌లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జపాన్ వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, విద్యా సంస్థల ప్రతినిధులతో తెలంగాణలో పెట్టుబడులు, నైపుణ్య మానవ వనరులు, ఉపాధి అవకాశాలు, టాలెంట్ మొబిలిటీపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలతో పాటు నైపుణ్యవంతులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఐటీ, ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ తదితర రంగాల్లో రాష్ట్రానికి బలమైన టాలెంట్ పూల్ ఉందన్నారు. జపాన్ కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను




విస్తరించడంతో పాటు కొత్త పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కోరారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, ప్రభుత్వ సహకారం అందిస్తూ వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో సుమారు 600 ఎకరాల్లో కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు జపాన్ సంస్థలు ఆసక్తి చూపుతున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఇది తెలంగాణపై జపాన్ పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో మరిన్ని జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. పెట్టుబడులతో పాటు తెలంగాణ యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జపాన్ సంస్థలతో కలిసి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. జపాన్‌లో పెరుగుతున్న నైపుణ్య మానవ వనరుల అవసరాలను తెలంగాణ టాలెంట్‌తో అనుసంధానం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

తెలంగాణ యువత కొత్త దేశాలకు, కొత్త వాతావరణాలకు త్వరగా అలవాటు పడే స్వభావం కలిగి ఉంటారని మంత్రి అన్నారు. కష్టపడి పనిచేయడం, కొత్త విషయాలను వేగంగా నేర్చుకోవడం, పనిచేసే సంస్థలు, దేశాల సంస్కృతికి అనుగుణంగా మారడం తెలంగాణ యువత ప్రత్యేకతలని తెలిపారు. జపాన్ కంపెనీల అభివృద్ధికి తెలంగాణ యువత గణనీయంగా దోహదపడగలరని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్లే యువతకు ఆయా దేశాల భాషపై పరిజ్ఞానం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకే టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణతో పాటు భాషా శిక్షణ, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు, పని సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వారా తెలంగాణ యువత అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌లో సులభంగా ఉపాధి పొందేలా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జర్మనీతో నైపుణ్య మానవ వనరుల రంగంలో భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుందని మంత్రి తెలిపారు. ఇటీవల జర్మనీ బృందం తెలంగాణలో పర్యటించినప్పుడు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. తెలంగాణ చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను జర్మనీ ప్రతినిధులు ప్రశంసించారని తెలిపారు. జర్మనీలో నైపుణ్య మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణ యువతకు మరిన్ని అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నైపుణ్య మానవ వనరుల నియామకం, శిక్షణ, ఉపాధి కల్పనలో జపాన్ సంస్థలతో మరింత బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. భారత్--జపాన్ సంబంధాల్లో వర్క్‌ఫోర్స్ మొబిలిటీ కీలక అంశంగా మారుతోందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు, అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో భారత్--జపాన్ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ రౌండ్‌టేబుల్ సమావేశం దోహదపడుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# ఆగస్టు 27 మహాధర్నాను విజయవంతం చేయాలి



**ఉద్యోగులంతా పెద్ద ఎత్తున తరలిరావాలి: టీజీఓ అసోసియేషన్ పిలుపు**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీఓ) అసోసియేషన్ పిలుపునిచ్చింది.

టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పిలుపు మేరకు మహాధర్నాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఓ అసోసియేషన్ జలమండలి యూనిట్ ప్రధాన కార్యదర్శి చంద్రజ్యోతి కోరారు.

ఉద్యోగుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులంతా సంఘటితంగా పాల్గొని ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్య గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు.

మన హాజరు మన ఐక్యతకు నిదర్శనం... మన ఐక్యతే మన హక్కుల సాధనకు బలం అనే స్ఫూర్తితో జలమండలి యూనిట్ పరిధిలోని సభ్యులు, ఉద్యోగులందరూ ఆగస్టు 27న జరిగే మహాధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలని జి.ఎస్. చంద్రజ్యోతి కోరారు.

# బజార్‌ఘాట్‌లో ప్రజా బాట -- బస్తీ బాట వాక్ అలాంగ్ ది లైన్ కార్యక్రమం




ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిత్తల్ ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన, సురక్షితమైన విద్యుత్ సరఫరాతో పాటు ఉత్తమ సేవలను అందించాలనే లక్ష్యంతో బజార్‌ఘాట్ ప్రాంతంలో ప్రజా బాట -- బస్తీ బాట వాక్ అలాంగ్ ది లైన్ కార్యక్రమం నిర్వహించారు.ు+ూాణజూ జవీణ జితేష్ వి. పాటిల్ గారి ఆదేశాల మేరకు డైరెక్టర్ (కమర్షియల్) చ. చక్రపాణి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు జజు/మెట్రో జోన్ కరుణాకర్ బాబు పులిపాటి, ూజు/హైదరాబాద్ సెంట్రల్ రమేష్ సాముద్రాల, ఇజు/మెహదీపట్నం సుధీర్ థోరట్, ూాణజు/ఞా/ఏసీ గార్డ్స్ విజయ్ కుమార్ కొల్చెల్మా మరియు ూాజు/ఞా/ఏసీ గార్డ్స్ నజీర్ సయ్యద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు బజార్‌ఘాట్ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ మౌలిక వసతులను పరిశీలించారు. అవసరమైన చోట లోపభూయిష్టమైన చిన్నపాటి విద్యుత్ పరికరాలను గుర్తించి మార్పులు చేశారు.అధికారులు స్థానిక విద్యుత్ వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకోవడంతో పాటు విద్యుత్ సేవల మెరుగుదలకు సంబంధించి వారి సలహాలు, సూచనలు మరియు అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు విద్యుత్ శాఖ అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యుత్ సరఫరా మరియు సేవలపై సానుకూలంగా స్పందించారు.విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త, ఇంటి వ్యర్థాలు లేదా నిర్మాణ వ్యర్థాలను వేయరాదని అధికారులు సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ మరియు దాని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా, సురక్షితంగా మరియు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉంచాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు పక్కనే ఉన్న కొబ్బరి బొండాల బండిని తొలగించాలని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్లు మరియు ఇతర అర్హత కలిగిన సేవలను నిర్ణీత ూూా కాలపరిమితిలో విడుదల చేయాలని ఆదేశించారు.అలాగే, అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం యూజర్ ఛార్జీలు మాత్రమే వసూలు చేయాలని, వినియోగదారుల నుంచి ఎటువంటి అదనపు లేదా అనధికారిక మొత్తాన్ని వసూలు చేయరాదని స్పష్టం చేశారు.విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు 1912, ఖీూజ నంబర్ 87124700024, చాట్‌బాట్ నంబర్ 8712441912 లేదా సంబంధిత ూాజు నంబర్ 8712469985ను సంప్రదించవచ్చని తెలిపారు.వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన మరియు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అధికారులు వినియోగదారుల అవసరాలను నేరుగా తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో విద్యుత్ సేవల పరిస్థితిని పరిశీలించారు. వినియోగదారుల సానుకూల స్పందనతో కార్యక్రమం విజయవంతంగా ని కార్యక్రమంలో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. లైన్ పనులు చేపట్టే సమయంలో అన్ని భద్రతా జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. లైన్‌పై పని ప్రారంభించే ముందు రెండు వైపులా ఎర్తింగ్ చేయడం, అవసరమైన చోట ఎల్.టి. ఫ్యూజ్‌లను తొలగించడం, ఇన్వర్టర్లు మరియు రూఫ్‌టాప్ సోలార్ నుంచి బ్యాక్ సప్లై వల్ల ఏర్పడే ఇండక్షన్‌ను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఏ.బి. స్విచ్‌ను తెరిచే సమయంలో మూడు బ్లేడ్లు కూడా పూర్తిగా ఓపెన్‌లో ఉన్నాయని నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే వదులుగా ఉన్న విద్యుత్ లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలని, లైన్ క్లియర్ (ూజ) తీసుకునే ముందు నిర్దేశిత అన్ని భద్రతా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో వినియోగదారులకు ముందస్తు సమాచారం అందించి, సురక్షితమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సేవలకు అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా, పారదర్శకమైన సేవలు మరియు నిర్ణీత కాలపరిమితిలో వినియోగదారుల సమస్యల పరిష్కారం అందించడంలో ు+ూాణజూ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# ఏపీలో జూనియర్ డాక్టర్లతో చర్చలు విఫలం.. కొనసాగుతున్న సమ్మె ఉత్కంఠ

**ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్ల సమ్మె అంశం మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ప్రభుత్వ ప్రతినిధులు, వైద్య శాఖ అధికారులు మరియు జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో విఫలమైనట్లు తెలుస్తోంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు పట్టుబడుతుండగా, ప్రభుత్వ పక్షం కూడా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు స్పష్టమైన హామీ లభించకపోవడంతో జూనియర్ డాక్టర్లు తమ ఆందోళనను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.

జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా ప్రభుత్వ బోధనాసుపత్రులు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. అత్యవసర సేవలకు మాత్రం అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని వైద్యులు చెబుతున్నప్పటికీ, సాధారణ వైద్య సేవలు, బయటి రోగుల విభాగం సేవలు మరియు ఇతర కార్యకలాపాలపై ప్రభావం కనిపిస్తోంది.

జూనియర్ డాక్టర్లు ప్రధానంగా తమకు సంబంధించిన పలు డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, భద్రత, వేతనాలు మరియు ఇతర సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై గతంలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, తగిన పరిష్కారం లభించలేదని జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

చర్చల సందర్భంగా ప్రభుత్వ ప్రతినిధులు సమస్యలను పరిశీలిస్తామని, దశలవారీగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం. అయితే జూనియర్ డాక్టర్లు మాత్రం స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. మాటలకే పరిమితం కాకుండా తమ




డిమాండ్ల అమలుకు ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇరుపక్షాల మధ్య పూర్తి స్థాయి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు ఫలించలేదు.జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. సీనియర్ డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది ద్వారా అత్యవసర వైద్య సేవలను కొనసాగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అత్యవసర విభాగం, ప్రసూతి సేవలు, ప్రమాద బాధితులకు చికిత్స వంటి కీలక సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.అయితే ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రతిరోజూ వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు చికిత్స కోసం వస్తుంటారు. జూనియర్ డాక్టర్ల సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల కొంతమంది రోగులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఆసుపత్రుల్లో ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా సమ్మె పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.వైద్య సేవలు ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన రంగమని, ఈ సమస్యను ప్రభుత్వం మరియు జూనియర్ డాక్టర్లు పరస్పర చర్చల ద్వారా త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఒకవైపు జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించడం ఎంత ముఖ్యమో, మరోవైపు ఆసుపత్రుల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందించడం కూడా అంతే ముఖ్యమని వారు పేర్కొంటున్నారు.జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ ఉద్యమం రోగులకు ఇబ్బంది కలిగించాలనే ఉద్దేశంతో కాదని స్పష్టం చేస్తున్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇస్తే సమ్మె విరమణపై నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటున్నారు.మరోవైపు వైద్య శాఖ అధికారులు జూనియర్ డాక్టర్లతో చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నారు. చర్చల తలుపులు మూసివేయలేదని, అవసరమైతే మళ్లీ జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేస్తామని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల ఆందోళనపై రాజకీయ వర్గాలు కూడా స్పందిస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఆరోగ్య రంగంలో ఏర్పడిన ఈ ప్రతిష్ఠంభన ఎక్కువ రోజులు కొనసాగకుండా త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం అందరి దృష్టి ప్రభుత్వం తదుపరి తీసుకునే నిర్ణయంపైనే ఉంది. జూనియర్ డాక్టర్లతో మరోసారి చర్చలు జరుగుతాయా? వారి డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? సమ్మె ఎప్పుడు ముగుస్తుంది? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠను పెంచుతున్నాయి.జూనియర్ డాక్టర్ల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపుతూ, అదే సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చర్చలు సానుకూలంగా ముగిసి, త్వరలోనే జూనియర్ డాక్టర్ల సమ్మెకు తెరపడాలని అందరూ ఆశిస్తున్నారు.

# త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. కీలక అంశాలపై చర్చకు రంగం సిద్ధం

**ట్రై నెట్ న్యూస్ 25వ ఆగస్టు 2026**

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగాలు, సాగునీరు, రైతు సమస్యలు, విద్య, వైద్యం తదితర అంశాలు ప్రధాన చర్చకు వచ్చే అవకాశం ఉంది. అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ తమ అంశాలను సభలో ప్రస్తావించేందుకు సిద్ధమవుతున్నారు.శాసనసభ సమావేశాలు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన వేదికగా భావిస్తారు. ప్రభుత్వం తన విధానాలు, కార్యక్రమాలను సభ ముందు వివరించడంతో పాటు, ప్రతిపక్షాలు ప్రజల తరఫున ప్రశ్నలు సంధించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో రాబోయే సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక అంశాలపై ప్రకటనలు చేసే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించనుంది.రైతుల సమస్యలు కూడా అసెంబ్లీ సమావేశాల్లో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలు, సాగునీటి లభ్యత, పంటలకు గిట్టుబాటు ధర, రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ పెట్టుబడులు తదితర విషయాలపై సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని ప్రతిపక్ష సభ్యులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఉద్యోగాల అంశం కూడా సమావేశాల్లో కీలకంగా మారే అవకాశం ఉంది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నియామక ప్రక్రియ, పరీక్షల నిర్వహణ, ఉద్యోగ క్యాలెండర్ వంటి అంశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత కోరే అవకాశం ఉంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న



చర్యలను వివరించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి.విద్యా రంగానికి సంబంధించిన అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, ఉన్నత విద్యలో అవకాశాలు వంటి అంశాలను సభ్యులు ప్రస్తావించనున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, వైద్య సిబ్బంది కొరత, మందుల లభ్యత, ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.హైదరాబాద్ నగర అభివృద్ధి కూడా అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత పొందే అవకాశం ఉంది. ట్రాఫిక్ సమస్య, రహదారుల విస్తరణ, మురుగు నీటి పారుదల వ్యవస్థ, భారీ వర్షాల సమయంలో ఏర్పడే ఇబ్బందులు, నగర మౌలిక వసతులు, మెట్రో విస్తరణ తదితర అంశాలపై సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు.ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో ఎదురైన సమస్యలు కూడా సభలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. వరదల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చెరువుల పరిరక్షణ, నాలాల అభివృద్ధి, నీటి నిల్వ ప్రాంతాల నిర్వహణ వంటి అంశాలపై చర్చ జరగవచ్చని తెలుస్తోంది.ప్రభుత్వానికి సంబంధించిన పలు పథకాల అమలు తీరుపై కూడా ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించనున్నాయి. హామీల అమలు, బడ్జెట్ కేటాయింపులు, నిధుల వినియోగం, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదాలు జరిగే అవకాశం ఉంది.మరోవైపు అధికార పార్టీ సభ్యులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సభలో వివరించేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించేందుకు అసెంబ్లీ వేదికగా ఉపయోగించుకోవాలని అధికార పార్టీ భావిస్తోంది.ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వాన్ని నిలదీయడానికి పలు అంశాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీలు, పెండింగ్‌లో ఉన్న పనులు, ఆర్థిక వ్యవహారాలు, పరిపాలనా అంశాలపై ప్రశ్నలు అడగాలని ప్రతిపక్ష సభ్యులు భావిస్తున్నారు. దీంతో సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వాతావరణం వేడెక్కే అవకాశం ఉంది.అసెంబ్లీ సమావేశాలు ప్రశాంతంగా, అర్థవంతంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు. ప్రజల సమస్యలపై చర్చ జరిగి, వాటికి పరిష్కార మార్గాలు కనిపెట్టేలా సభ పనిచేయాలని వారు అభిప్రాయపడుతున్నారు. సభలో వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం పలు బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం కూడా ఉంది. చట్టపరమైన మార్పులు, పరిపాలనా సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకురావచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బిల్లులపై సభ్యులు చర్చించి తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.మొత్తం మీద తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాలు, రైతుల సమస్యలు, విద్య, వైద్యం, హైదరాబాద్ మౌలిక వసతులు వంటి అనేక అంశాలు సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం తన కార్యక్రమాలను సమర్థించుకోనుండగా, ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నాయి. దీంతో రాబోయే అసెంబ్లీ సమావేశాలు తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారే అవకాశం ఉంది.

# కవిసాయంత్రం ఆధ్వర్యంలో ఘనంగా పుస్తకాల ఆవిష్కరణ

**తెలుగు భాషకు పూర్వవైభవం రావాలి: మామిడి హరికృష్ణ**

**సికింద్రాబాద్:**

మారుతున్న యాంత్రిక జీవన విధానం కారణంగా తెలుగు భాష నిరాదరణకు గురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కవిసాయంత్రం వంటి సాహిత్య సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలతో తెలుగు భాష, సాహిత్యానికి పూర్వవైభవం తిరిగి వస్తుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

జనజాగృతి సంస్థలో అంతర్భాగమైన కవిసాయంత్రం సోషల్ మీడియా గ్రూప్ 11వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు కవులు, రచయితలను ఘనంగా సన్మానించారు.

జనజాగృతి సంస్థ అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ రచించిన ప్రశ్నాస్త్రం, ప్రణయ గీతం కవితా సంకలనాలను, బోయిన భాస్కర్ రచించిన గడ్డిపువ్వు కథా సంపుటిని, పొలగాని భాను తేజశ్రీ రచించిన ప్రతినిధి వ్యాస సంకలనాన్ని ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మామిడి హరికృష్ణ



మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్య పరిరక్షణకు కవులు, రచయితలు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. సామాజిక మాధ్యమాలను సైతం సాహిత్య ప్రచారానికి వేదికగా మలచడం అభినందనీయమని పేర్కొన్నారు.

రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గాజుల శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా కవిసాయంత్రం సోషల్ మీడియా వేదికగా సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతలో తెలుగు భాషపై ఆసక్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో గద్దర్ ఫిలిం అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర, ప్రముఖ కవులు మౌనశ్రీ మల్లిక్, డా. పొన్నాల బాలయ్య, సిరీన్ వ్యాలీ అధినేత మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, నూకల అశోక్ యాదవ్, కవులు కవిత బేతి, అత్తలూరి రామకృష్ణ, కదారి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పలువురు కవులు, సాహితీవేత్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి సత్యకుమార్ సమీక్ష.. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఆదేశాలు

**ట్రై నెట్ న్యూస్ 25వ ఆగస్టు 2026**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలను వేగవంతం చేసింది. పుష్కరాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, రవాణా వ్యవస్థ, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర అంశాలపై రాష్ట్ర మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు గోదావరి నది తీరానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.సమీక్ష సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. పుష్కరాల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గోదావరి పుష్కరాలు కోట్లాది మంది హిందూ భక్తుల విశ్వాసానికి సంబంధించిన పవిత్రమైన కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలని ఆయన అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. నదిలో స్నానానికి వచ్చే భక్తుల భద్రత అత్యంత ముఖ్యమని, ప్రమాదాల నివారణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లు, రక్షణ బృందాలు, అత్యవసర వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.ప్రతి పుష్కర ఘాట్ వద్ద అవసరమైన ప్రాథమిక సదుపాయాలను కల్పించాలని మంత్రి సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు, వస్త్రాలు మార్చుకునే గదులు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు.పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. లక్షలాది మంది భక్తులు ఒకే ప్రాంతంలో చేరే అవకాశం ఉన్నందున చెత్త నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అవసరమని తెలిపారు. పుష్కర ఘాట్లు, పరిసర ప్రాంతాలు, రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని ఆదేశించారు.పుష్కరాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ కీలకమని మంత్రి పేర్కొన్నారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా ప్రత్యేక రవాణా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత శాఖలను కోరారు. ప్రధాన ఘాట్లకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట్ల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని అన్నారు.వైద్య సేవలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. పుష్కరాల సమయంలో ప్రతి ముఖ్యమైన ఘాట్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారులు మరియు ఇతర అత్యవసర వైద్య సహాయం అవసరమైన భక్తులకు ప్రత్యేక సేవలు అందించాలని కోరారు.భక్తులకు సమాచారం అందించే వ్యవస్థను కూడా మరింత సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సమీక్షలో చర్చించారు. పుష్కర ఘాట్లు, రవాణా మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, వైద్య సేవలు, తప్పిపోయిన వారి కోసం సహాయ కేంద్రాలు వంటి అంశాలపై స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల బహుభాషా సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచాలని అధికారులు భావిస్తున్నారు.పోలీసు శాఖ, రెవెన్యూ, దేవాదాయ, మున్సిపల్, వైద్య, రవాణా, అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క శాఖపై బాధ్యత వదిలివేయకుండా ప్రతి శాఖ తమకు కేటాయించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.పుష్కరాల సందర్భంగా ప్రజల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా మంత్రి సూచించారు. తప్పిపోయిన చిన్నారులు, వృద్ధులు, ఇతర భక్తులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని పేర్కొన్నారు.గోదావరి నది పవిత్రతను కాపాడుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి తెలిపారు. భక్తులు కూడా పుష్కరాల సమయంలో పరిశుభ్రత పాటిస్తూ, నదిని కలుషితం చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.మొత్తం మీద గోదావరి పుష్కరాలను అత్యంత ఘనంగా, సురక్షితంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం, పటిష్ఠమైన భద్రతా చర్యలతో గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## అమెరికా పర్యావరణ అనుమతులపై తెలంగాణ సీఎం విమర్శలు..

# ప్రధాని మోదీపై ప్రశ్నల వర్షం

**ట్రై నెట్ న్యూస్ 25వ ఆగస్టు 2026**

హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకపోవడం, కేంద్ర ప్రభుత్వ విధానాలు, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో స్పందించారు. అమెరికాలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిబంధనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పన విషయంలో రాష్ట్రాలకు కేంద్రం నుంచి తగిన సహకారం అందాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమైనదే అయినప్పటికీ, అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా నిబంధనలను అమలు చేయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.అమెరికాలో కూడా పర్యావరణ పరిరక్షణకు కఠినమైన నిబంధనలు ఉన్నాయని, అక్కడ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటించేందుకు ప్రత్యేక విధానాలు అమలవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతుల విషయంలో స్పష్టమైన విధానం ఉండాలని, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన పనులు అనవసరంగా ఆలస్యం కాకూడదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టులు, మౌలిక వసతుల పనులకు పర్యావరణ అనుమతులు, కేంద్ర అనుమతులు అవసరమవుతున్నాయని సీఎం ప్రస్తావించారు. రాష్ట్రాల అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం సమాన దృష్టి పెట్టాలని ఆయన కోరారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.పర్యావరణ పరిరక్షణను నిర్లక్ష్యం చేయాలని తాము ఎప్పుడూ చెప్పడం లేదని, అయితే పర్యావరణ అనుమతుల పేరుతో అభివృద్ధి పనులను నిరవధికంగా నిలిపివేయడం సరైన విధానం కాదని



సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులు సమయానికి పూర్తవ్వాలంటే అనుమతుల ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని ఆయన అన్నారు.ప్రధాని మోదీ తరచుగా దేశ అభివృద్ధి, వేగవంతమైన మౌలిక వసతుల నిర్మాణం గురించి మాట్లాడుతున్నారని, అయితే రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం కూడా అదే వేగంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం వ్యాఖ్యానించారు. అభివృద్ధి కోసం ఒకే విధమైన ప్రమాణాలు ఉండాలని, రాష్ట్రాల పట్ల వివక్ష చూపకూడదని అన్నారు.తెలంగాణకు రావాల్సిన కేంద్ర సహాయం, పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్ర దృష్టికి తీసుకెళ్లిందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.పర్యావరణ పరిరక్షణతో పాటు పారిశ్రామిక అభివృద్ధి కూడా అవసరమని, ఈ రెండింటి మధ్య సరైన సమతుల్యత ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే విధానాన్ని అనుసరించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో పర్యావరణానికి హాని తగ్గించే పద్ధతులతో అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేయడం సాధ్యమని తెలిపారు.అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో పర్యావరణ అంశాలకు ప్రాధాన్యత ఇస్తూనే ఆర్థిక అభివృద్ధిని కొనసాగిస్తున్నారని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. భారతదేశం కూడా వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే కేంద్రం, రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయాలని అన్నారు.ఈ అంశంపై తెలంగాణలో రాజకీయ చర్చ కొనసాగుతోంది.

అధికార పార్టీ నాయకులు సీఎం వ్యాఖ్యలను సమర్థిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరుతున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ అంశంపై తమదైన రీతిలో స్పందిస్తున్నాయి.తెలంగాణ అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులకు కేంద్రం తక్షణమే అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తి సహకారం అందించాలని సీఎం కోరారు.పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవాళి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ప్రజల అభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదల కూడా ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.మొత్తం మీద, అమెరికా పర్యావరణ అనుమతుల అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన విమర్శలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూనే రాష్ట్రాల అభివృద్ధికి అడ్డంకులు తొలగించాలని, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది.

# ఏపీలో జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణ

**ట్రై నెట్ న్యూస్25 ఆగస్టు 2026**

ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్లు చేపట్టిన సమ్మెకు ఎట్టకేలకు తెరపడింది. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించడంతో జూనియర్ డాక్టర్లు సమ్మెను విరమించి విధుల్లో చేరేందుకు నిర్ణయించారు. సమ్మె విరమణ విషయాన్ని ప్రభుత్వం హైకోర్టుకు కూడా అధికారికంగా తెలియజేసింది.

జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రభావం పడింది. ముఖ్యంగా అత్యవసర సేవలు, సాధారణ వైద్య సేవలు, శస్త్రచికిత్సలు, రోగుల పరీక్షలు తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే వైద్యులు, ప్రభుత్వం మధ్య జరిగిన చర్చల అనంతరం సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది.

**ప్రభుత్వంతో చర్చలు సఫలం**

జూనియర్ డాక్టర్ల ప్రధాన డిమాండ్లలో స్టైపెండ్ పెంపు, వైద్య కళాశాలల్లో బోధనా సిబ్బంది నియామకాలకు సంబంధించిన నిబంధనలు, సీనియర్ వైద్యుల పదవీ విరమణ వయస్సు తదితర అంశాలు ఉన్నాయి. ఈ అంశాలపై ప్రభుత్వం జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో చర్చలు జరిపింది.

చర్చల సందర్భంగా ప్రభుత్వం వైద్యుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో జూనియర్ డాక్టర్లు సమ్మెను విరమించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని రోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విధుల్లోకి తిరిగి రావాలని జూనియర్ డాక్టర్ల సంఘం నిర్ణయించింది.

**హైకోర్టుకు సమాచారం**

జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా అత్యవసర వైద్య సేవలకు




అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు గతంలో సూచించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పరిస్థితిని కోర్టుకు వివరించింది.

సమ్మె విరమణకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టుకు తెలియజేయడంతో ఈ అంశంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సమ్మె ముగియడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మరింత సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఏర్పడింది.

**రోగులకు ఊరట**

జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించే వేలాది మంది రోగులకు ఊరట లభించనుంది. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. వైద్యులు తిరిగి పూర్తి స్థాయిలో విధుల్లో చేరడంతో వైద్య సేవలు వేగవంతం కానున్నాయి.

సమ్మె కారణంగా వాయిదా పడిన కొన్ని వైద్య పరీక్షలు, చికిత్సలు, శస్త్రచికిత్సలు కూడా క్రమంగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంది. అత్యవసర విభాగాల్లో వైద్యుల అందుబాటు మరింత మెరుగుపడనుంది.

**సమస్యలకు చర్చలే పరిష్కారం**

వైద్యుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, వైద్య సంఘాల మధ్య చర్చలు కీలక పాత్ర పోషించాయి. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన జూనియర్ డాక్టర్లు, అదే సమయంలో రోగుల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకుని సమ్మె విరమణకు ముందుకు రావడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, డిమాండ్లపై తీసుకునే తదుపరి చర్యలపై జూనియర్ డాక్టర్లు దృష్టి పెట్టనున్నారు. ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను నిర్ణీత సమయంలో అమలు చేస్తే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడవచ్చని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

**సాధారణ స్థితికి ప్రభుత్వ ఆసుపత్రులు**

జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రుల్లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోనున్నాయి. వైద్యులు తిరిగి విధుల్లో చేరడంతో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందే అవకాశం ఏర్పడింది.

జూనియర్ డాక్టర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో వైద్యులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి.

జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణతో ప్రభుత్వం--వైద్యుల మధ్య చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చనే సందేశం వెలువడింది. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడే లక్షలాది మంది ప్రజలకు ఈ పరిణామం ఎంతో ఊరటనిచ్చింది.

# మూసీ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములపై స్పష్టత ఇవ్వాలని ఆదేశాలు**

**ట్రై నెట్ న్యూస్25 ఆగస్టు 2026**

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకమైన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి మరోసారి సమీక్ష నిర్వహించారు. మూసీ నది ప్రక్షాళన, నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి, భూముల సేకరణ, బాధితుల పునరావాసం, ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్ పరిధిలోని భూములకు సంబంధించిన అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం.

మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు కేవలం నదిని అందంగా తీర్చిదిద్దే కార్యక్రమం మాత్రమే కాకుండా, హైదరాబాద్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వరద నియంత్రణ, మురుగునీటి శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం వంటి అనేక అంశాలతో ముడిపడి ఉంది. ముఖ్యమంత్రి గతంలో కూడా మూసీ ప్రక్షాళన తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని స్పష్టం చేశారు.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై స్పష్టత అవసరం

మూసీ ప్రాజెక్టులో అత్యంత సున్నితమైన అంశంగా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూముల సమస్య ముందుకు వస్తోంది. ఏ భూమి నది పరిధిలోకి వస్తుంది? ఏ భూమి బఫర్ జోన్‌లో ఉంది? ఏ భూములు ప్రాజెక్టు అవసరాలకు మాత్రమే సేకరించాల్సి ఉంటుంది? ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ఉన్న ప్రాంతాల పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించి భూమి స్థితిని స్పష్టంగా గుర్తించి, అధికారిక రికార్డుల ఆధారంగా ప్రజలకు సమాచారం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దుల విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల భూ యజమానులు, నివాసితుల్లో ఆందోళనలు ఏర్పడకుండా చర్యలు



తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ ప్రభుత్వ ప్రకారం, మూసీతో పాటు నగరంలోని చెరువులు, నాలాల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించి వాటిని రక్షించాల్సిన అవసరం ఉంది. గతంలో కూడా సీఎం అధికారులు నీటి వనరుల హద్దులను స్పష్టంగా గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

భూ యజమానులకు న్యాయం

మూసీ అభివృద్ధి ప్రాజెక్టు కోసం భూములు అవసరమయ్యే ప్రాంతాల్లో భూ యజమానులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే పలు సందర్భాల్లో పేర్కొంది. భూముల సేకరణ విషయంలో నగదు పరిహారం లేదా బదిలీ అభివృద్ధి హక్కుల వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు గత సమీక్షల్లో వెల్లడైంది.

ప్రాజెక్టు పేరుతో తమ ఇళ్లు, భూములు కోల్పోయే పరిస్థితి వస్తుందేమోనని ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అర్హులైన బాధిత కుటుంబాలకు పునరావాసం, ప్రత్యామ్నాయ గృహాలు, తగిన పరిహారం వంటి అంశాలను స్పష్టంగా వివరించాలి.

పేదల పునరావాసానికి ప్రాధాన్యం

మూసీ నది పరివాహక ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న కుటుంబాలు ఉన్నాయి. వీరిలో పేద, మధ్యతరగతి కుటుంబాలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ప్రాజెక్టు కారణంగా నివాసాలు తొలగించాల్సి వస్తే వారి జీవనోపాధి దెబ్బతినకుండా పునరావాస చర్యలు చేపట్టాలని ప్రభుత్వం గతంలోనే అధికారులను ఆదేశించింది.

మూసీ నది పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లేదా ప్రత్యామ్నాయ పునరావాసం కల్పించే అంశంపై సీఎం గత సమీక్షల్లో దృష్టి పెట్టారు.

ప్రాజెక్టు లక్ష్యం విస్తృతం

మూసీ నదిని శుద్ధి చేయడం, మురుగునీరు నదిలో కలవకుండా చూడడం, వరద ముప్పును తగ్గించడం, నదీ తీరాన్ని అభివృద్ధి చేయడం, ప్రజలకు పార్కులు, నడక మార్గాలు, వినోద వసతులు కల్పించడం వంటి అనేక అంశాలు ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి.

మూసీ నది పునరుజ్జీవనంతో హైదరాబాద్‌కు కొత్త రూపు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నది పరివాహక ప్రాంతాన్ని పర్యావరణపరంగా పరిరక్షించడంతో పాటు నగరానికి అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని భావిస్తోంది.

ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలి

మూసీ ప్రాజెక్టు విషయంలో ప్రజల్లో ఉన్న ప్రధాన డిమాండ్ ఒక్కటే---ఏ భూమి ఎక్కడ ఉంది అనే విషయంపై అధికారికంగా స్పష్టత ఇవ్వాలి.

ఎఫ్‌టీఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధి, ప్రాజెక్టు అవసరాల కోసం సేకరించే భూమి, ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి తదితర అంశాలను సర్వే నంబర్ల వారీగా ప్రకటిస్తే అనేక అపోహలకు తెరపడుతుంది. భూములపై స్పష్టమైన మ్యాపులు, అధికారిక రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది.

అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాలు

మూసీ ప్రాజెక్టు విజయవంతం కావాలంటే ప్రభుత్వం ఒకవైపు నది ప్రక్షాళన, పర్యావరణ పరిరక్షణ, వరద నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తూనే మరోవైపు ప్రజల ఆస్తులు, జీవనోపాధి, పునరావాసం వంటి అంశాలను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలి.

ప్రాజెక్టు వల్ల హైదరాబాద్‌కు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలగాలని, అదే సమయంలో తరతరాలుగా మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు అన్యాయం జరగకూడదన్నది ప్రజల ఆకాంక్ష.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములపై పూర్తి స్థాయి అధికారిక స్పష్టత, పారదర్శక భూ సర్వే, బాధితులకు న్యాయమైన పరిహారం--పునరావాసం, పర్యావరణ పరిరక్షణ---ఈ నాలుగు అంశాలను సమన్వయం చేస్తూ మూసీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తే హైదరాబాద్ అభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

# అసాధ్యం



రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.
చరవాణి : 9866179385

విశ్వం తన నియమాన్ని ఎప్పుడూ మార్చుకోదు,నీ ఆక్రందనల కోసం తన గమనాన్ని ఆపదు,నీ కన్నీళ్లను చూసి కాలం వెనక్కి తిరగదు,నీ కోరికల కోసం విధి తన రాతను చెరపదు,అందుకే అసాధ్యం అనిపించేది నీ భయమే,అసాధ్యం కాదని నిరూపించేది నీ ప్రయత్నమే.నిన్ను నువ్వు చిన్నచూపు చూసిన క్షణమే ఓటమి,నీపై నమ్మకం ఉంచిన క్షణమే విజయానికి తొలి అడుగు,పడిపోయిన ప్రతిసారీ నేల నిన్ను ఆపదు,లేచి నిలబడటానికి ఒక అవకాశం మాత్రమే ఇస్తుంది,కన్నీటి ప్రతి బొట్టు ఒక కథను చెబుతుంది,కష్టాల ప్రతి గాయం ఒక పాఠాన్ని నేర్పుతుంది.నువ్వు గొప్పవాడినని గర్వపడకు,నువ్వు ఓడిపోయావని కుంగిపోకు,ఈ కాలచక్రంలో ఏదీ శాశ్వతం కాదు,ఈ ప్రపంచంలో ఎవరి స్థానం శాశ్వతం కాదు,నేడు శిఖరంపై ఉన్నవాడు రేపు నేలపై ఉండవచ్చు,నేడు నేలపై ఉన్నవాడు రేపు శిఖరాన్ని చేరవచ్చు.నీ అసంతృప్తి కూడా ఒకరోజు జ్ఞాపకమే,నీ అహంకారం కూడా ఒకరోజు మట్టిలో కలిసిపోతుంది,నీ పేరు కూడా కాలం పుటల్లో మసకబారుతుంది,కానీ నీ మంచితనం మాత్రం ఎవరో ఒకరి గుండెలో మిగులుతుంది,అందుకే జీవితాన్ని గెలవాలని కాదు,జీవితానికి ఒక అర్థం ఇవ్వాలని ప్రయత్నించు.విశ్వం తన గమనంలో సాగుతూనే ఉంటుంది,కాలం తన చక్రాన్ని తిప్పుతూనే ఉంటుంది,మనిషి మాత్రం తన అడుగులను మార్చుకోవాలి,అసాధ్యం అనుకున్న దారిలోనే ధైర్యంగా నడవాలి,ఎందుకంటే నీ పరిమితులను నిర్ణయించేది ప్రపంచం కాదు, నీ ప్రయత్నానికి నువ్వే వేసుకున్న హద్దులు మాత్రమే!

సుంకాలు దేశాలపై ట్రంప్ ఆగ్రహమ్..
ఇజ్రాయిల్ పాలస్తీనా..
రష్యా ఉక్రెయిన్..
ఆగని యుద్ధాలు ..
బీజీపీ కాంగ్రె స్ విరుద్ధ ఎజెండాలు..
బంగ్లాదేశ్ లో హిందువులపై ఆగని హింసాకాండ .
కాష్మీర్..ఉగ్రదాడులు..కాల్పులు చల్లారని అగ్ని..
మణిపూర్..
చ తీ స్గఢ్ ..అగ్గాని తుపాకీ మోతలు. .
రెండు తెలుగు రాష్ట్రాలు
అధికార ప్రతిపక్షాల పరస్పర ఆరోపణలు..
మనకు పక్కోడికి ఎప్పుడూ
ఘర్ష నే..!
జీవితంలో విద్వేషమే ప్రధాన ఎజెండా!?
యుద్ధ భూమిలో పోరు చేస్తున్న మానవుడు..
ఇంటా బైటా యుద్ధ క్షే త్రాలే !
ఆయుధాలు లేకుంటే
మనుగడ కష్టం..
చుట్టూ రాగులుతున్న విద్వేషాగ్నిలో మన బతుకులు
జాగ్రత్త! !
ఆర్ధ
హైదరాబాద్

## మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం -- మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా పద్మారావునగర్‌లోని స్కందగిరి హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వీ.చీ. రావు గారు ఆధ్వర్యం వహించి, పెద్ద సంఖ్యలో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారు హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు.

## పూల చేతులు (కవిత)

## తంగెళ్లపల్లి కనకాచారి

**అడవులు విధ్వంసం అయ్యాక...**
**తగలపడ్డాక..**
**ఇక్కడ నగరంలో**
**మొలకెత్తుతున్నాయి..**
తరలివచ్చిన వసంతాన్ని కాపు కాసి పెంచుతున్న తోటమాలలు ఇక్కడ సిద్ధంగానే ఉన్నారు విరగ కాస్తున్న పంట కొత్త పండుగను మోసుకొస్తుంది ఇక గుమ్మాలకు పచ్చటి తోరణాలు కట్టండి మంగళ వాయిద్యాలు మ్రోగించండి ఇప్పుడు చేతిలో పూలు కూడా అగ్నిపూలై ప్రశ్నల్ని గుమ్మరిస్తున్నాయి కొత్త తరానికి కొత్త రాజకీయాలు ఇక అనివార్యం తరం ఎప్పుడు ధ్వజమెత్తుతూనే ఉంటుంది తరం మార్పును భళ్ళు న తెరుస్తూనే ఉంటుంది ఎగిసి పడుతున్న అలల గర్జన వింటున్నారా జైళ్ళను తోసుకుంటూ స్వేచ్ఛ గల్లి అంతా పారుతుంది గుండెల్ని తెరిచి ఆహ్వానిద్దాం కూలుతున్న భ్రష్టత్వాన్ని తుడిచేసి మరో ప్రపంచపు వా కి లి ముందు రంగులు చల్లుకుందాం రండి.

## లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ రెడ్డి చెలగాటం: మాజీ మంత్రి హరీశ్ రావు

సెప్టెంబర్ 7లోగా జీవో రద్దు చేయకపోతే లక్ష మందితో సెక్రటేరియట్ ముట్టడి.విద్యార్థులపై పోలీసుల నిర్బంధం దుర్మార్గం.. ఇది +వఅ_ సత్తా చూపే సమయం.స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే కుట్ర.భూములపై కన్నేసి వేలకోట్ల పాలిటెక్నిక్ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పులు తెచ్చేందుకు భారీ కుట్ర జరుగుతోంది.. లికమిటీల పేరుతో డ్రామాలు వద్దు.. వెంటనే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు బీఆర్ఎస్ పక్షాన సంపూర్ణ మద్దతు.

## గుణం



ఒకరి గుణగణాలు
పరీక్షించి చూడాలంటే
మాటలతో కాదు
ఒక అవకాశం ఇచ్చి చూడాలి
నమ్మకం ఉంటే అధికారం
అప్పగించి చూడాలి
అప్పుడు అతని మనసులోని
నిజమైన స్వభావం తెలుస్తుంది
చేతిలో అధికారం వచ్చాక
ఎలా ప్రవర్తిస్తున్నాడో చూడాలి
తనకంటే చిన్నవారిని
ఎలా గౌరవిస్తున్నాడో
గమనించాలి
అవకాశం లేనప్పుడు
మంచివాడిలా
ఉండడం పెద్ద విషయం కాదు
అవకాశం వచ్చినప్పుడు కూడా
మంచితనాన్ని కాపాడుకోవడమే
గొప్పతనం
అధికారం మనిషిని మార్చదు
అతనిలో దాగి ఉన్న గుణాన్ని
బయటకు తీసుకువస్తుంది
డబ్బు కూడా అదే నిజాన్ని
చెబుతుంది
ఎదుటివాడి బలహీనత తెలిసినా
దాన్ని ఉపయోగించుకోకుండా
ఉంటే
అతని మనసు మంచిదని అర్థం
అదే అసలైన వ్యక్తిత్వానికి
నిదర్శనం
అవకాశం ఇచ్చినప్పుడు
అతను ఎదుగుతాడా
లేక ఎదుటివారిని తొక్కి
తాను ఎదగాలని చూస్తాడా
అదే అతని అసలు గుణం
అదే అతని నిజమైన విలువ
పదవి కాదు మనిషిని
గొప్పవాడిని చేసేది
ఆ పదవిలో ఉన్నప్పుడు అతని
ప్రవర్తనే గొప్పతనం.

రచన : గుదే సుబ్బారావు
ఉపాధ్యాయుడు, మాధవరం,
పశ్చిమ గోదావరిజిల్లా.

## ప్రవర్తన




ఇతరులను కించపరచి
ఎవరూ శాశ్వతంగా
ఎప్పుడూ గొప్పవారు కాలేరు
గౌరవం అడిగి తెలుసుకునేది
కాదు
మన ప్రవర్తనతో
సంపాదించేది
ఎత్తుకు ఎదిగినంత మాత్రాన
ఎదుటివారిని తక్కువ
చేయకు
డబ్బు వచ్చిందని
పొగరుపడకు
పదవి వచ్చిందని విర్రవీగకు
కాలం అందరికీ ఒకేలా
ఉండదు
ఈరోజు నువ్వు పైస్థానంలో
ఉంటే
రేపు పరిస్థితి మారవచ్చు
నీ మాటలే నీ విలువను
చెబుతాయి
నీ చేతలే నీ వ్యక్తిత్వాన్ని
చూపుతాయి
నీ నడవడికే నీ గౌరవానికి
అద్దం
మంచిగా మాట్లాడటం
చిన్నదనం కాదు
తగ్గి ఉండటం చేతకానితనం
కాదు
ఎదుటివారిని గౌరవించడం
మన సంస్కారానికి గుర్తు
మనిషితనానికి నిదర్శనం
ఎవరినీ అవమానించకు
ఎవరినీ చిన్నచూపు చూడకు
నువ్వు పంచిన గౌరవమే
ఒకరోజు నీకు తిరిగి
వస్తుంది
ప్రవర్తనే మనిషికి నిజమైన
ఆస్తి
గొప్పతనం సంపదలో
ఉండదు
మనసులోని మంచితనంలో
ఉంటుంది
ప్రపంచం నిన్ను గుర్తుంచేది
నువ్వు ఎంత సంపాదించావో
కాదు
ఎంతమందిని గౌరవించావో!

రచన : రేవెల్లి పద్మ
హనుమకొండ.

# నువ్వూ -- నేనూ నడిచేది ఒకే బాట, ఒకే మాట

**జీవిత ప్రయాణానికి దిశానిర్దేశం చేసిన అద్భుత గీతం**

**ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు, 2026పేరి నాగేశ్వరరావు**




తెలుగు సినీ సంగీత ప్రపంచంలో కొన్ని పాటలు కేవలం వినోదాన్ని అందించడానికే పరిమితం కావు. అవి జీవితానికి ఒక సందేశాన్ని, మనిషి నడవాల్సిన మార్గానికి ఒక దిశను చూపుతాయి. అలాంటి అద్భుతమైన భావగీతాలలో ఒకటి "నువ్వూ.. నేనూ.. నడిచేది ఒకే బాట, ఒకే బాట... నువ్వూ.. నేనూ.. పలికేది ఒకే మాట, ఒకే మాట..."

ఈ పాట "డబ్బుకు లోకం దాసోహం" అనే తెలుగు చలనచిత్రంలోని ప్రముఖ గీతం. ఈ చిత్రం 1973 జనవరి 12న విడుదలైంది. ఈ చిత్రంలో నందమూరి తారక రామారావు కథానాయకుడిగా, జమున కథానాయికగా నటించారు. డి. యోగానంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కె.వి. మహదేవన్ సంగీతం అందించగా, ఈ పాటను ప్రముఖ కవి సి. నారాయణరెడ్డి రచించారు. ఘంటసాల, పి. సుశీల గానం ఈ గీతానికి మరింత మాధుర్యాన్ని అందించింది.

గీతంలోని పల్లవి

ౖనువ్వూ.. నేనూ.. నడిచేది ఒకే బాట, ఒకే బాట
నువ్వూ.. నేనూ.. పలికేది ఒకే మాట, ఒకే మాట
ఆ బాట ఏనాడు తిరుగులేనిదీ
ఆ మాట ఏనాడు తీరిపోనిదీ...'

ఈ గీతం ప్రేమగీతంలా వినిపించినప్పటికీ, ఇందులోని భావం ఎంతో విశాలమైనది. ఇద్దరు వ్యక్తులు ఒకే లక్ష్యంతో, ఒకే ఆశయంతో, ఒకే మార్గంలో నడవడమే ఈ పాట యొక్క ప్రధాన సందేశం.

"నువ్వూ--నేనూ" అనేది కేవలం ఇద్దరు వ్యక్తులను మాత్రమే సూచించదు. భార్యాభర్తలు కావచ్చు, స్నేహితులు కావచ్చు, సహచరులు కావచ్చు, సమాజంలోని వ్యక్తులు కావచ్చు---మంచి లక్ష్యం కోసం అందరూ కలిసినప్పుడు వారి ప్రయాణం ఒకే బాటగా మారుతుంది.

ఒకే బాట అంటే ఏమిటి?

జీవితంలో మనకు ఎన్నో మార్గాలు ఎదురవుతాయి. కొన్ని సులభమైనవి, కొన్ని కష్టమైనవి. కొన్ని మనలను తాత్కాలిక ఆనందానికి తీసుకెళ్తాయి. మరికొన్ని శాశ్వతమైన గౌరవం, సంతృప్తి వైపు నడిపిస్తాయి.

ఈ పాట చెప్పే "ఒకే బాట" అంటే నిజాయితీ, ధర్మం, కృషి, మానవత్వం, మంచితనం అనే మార్గం.

"ఒకే మాట" అంటే విశ్వాసం, సత్యం, నిబద్ధత. మనం చెప్పే మాటకు కట్టుబడి ఉండాలి. మన లక్ష్యం మంచిదైతే, మన అడుగులు కూడా మంచివైపే పడతాయి.

దూరాన ఉన్న శిఖరాల వైపు...

ఈ పాటలో వచ్చే భావం ప్రకారం, దూరంగా ఉన్న శిఖరాలు మనలను చేరమని ఆహ్వానిస్తున్నాయి. ఉదయించే సూర్యకిరణాలు కొత్త ప్రయాణానికి ప్రేరణ ఇస్తున్నాయి.

శిఖరం అంటే కేవలం కొండ శిఖరం కాదు. జీవితంలో ఉన్నత స్థానం, విజయం, గౌరవం, సాధన కూడా ఒక శిఖరమే.

మన పయనం ఎక్కడివరకు అని ప్రశ్నించినప్పుడు, ఈ పాట ఇచ్చే సమాధానం చాలా గొప్పది---ఆ శిఖరాలు చేరే వరకు మన ప్రయాణం కొనసాగాలి.

మంచి ఆశయాలే మనిషిని ఉన్నతంగా నిలబెడతాయి

ఈ గీతంలోని మరో గొప్ప భావం ఏమిటంటే---చిరుగాలిలో ఉన్న శబ్దాలు మురళిలో చేరితే రాగాలుగా మారతాయి. వానచినుకులు ముత్యపు చిప్పల్లో పడితే ముత్యాలుగా మారతాయి.

అలాగే మనిషిలో ఉన్న సామర్థ్యానికి సరైన దిశ, మంచి ఆలోచన, మంచి ఆశయం కలిస్తే జీవితం గొప్పదవుతుంది.

మంచి ఆశయాలు ఉన్నప్పుడు మనుషులందరూ మచ్చలేని వెలుగు వైపు పయనించగలరు.

ఇదే ఈ పాట యొక్క అసలు తాత్పర్యం.

నేటి సమాజానికి కూడా వర్తించే సందేశం

నేటి కాలంలో అభిప్రాయాలు వేరు, మార్గాలు వేరు, ఆలోచనలు వేరు. కానీ సమాజ శ్రేయస్సు, కుటుంబ సుఖం, దేశ అభివృద్ధి, మానవతా విలువలు అనే అంశాలలో మనందరి బాట ఒకటే కావాలి.

కుటుంబంలో భర్తాభార్యలు ఒకే లక్ష్యంతో నడిస్తే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. సంస్థలో సభ్యులు ఒకే ఆశయంతో పనిచేస్తే ఆ సంస్థ విజయవంతమవుతుంది. దేశ ప్రజలు అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తే దేశం శక్తివంతమవుతుంది.

అందుకే ఈ గీతం చెప్పే "నువ్వూ--నేనూ నడిచేది ఒకే బాట, పలికేది ఒకే మాట" అనేది శాశ్వత సందేశంగా నిలిచిపోయింది.

చిత్ర విశేషాలు

- చిత్రం: డబ్బుకు లోకం దాసోహం
- విడుదల తేదీ: 12 జనవరి 1973
- కథానాయకుడు: నందమూరి తారక రామారావు
- కథానాయిక: జమున
- దర్శకుడు: డి. యోగానంద్
- సంగీతం: కె.వి. మహదేవన్
- గీత రచయిత: సి. నారాయణరెడ్డి
- గాయకులు: ఘంటసాల, పి. సుశీల

మొత్తంగా, "నువ్వూ--నేనూ నడిచేది ఒకే బాట, ఒకే మాట" అనే గీతం రెండు హృదయాల కలయికను మాత్రమే కాదు, మంచి ఆశయాల కోసం కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన మానవ జీవిత సందేశాన్ని అందిస్తుంది.

మన బాట మంచిదైతే మన గమ్యం గొప్పదవుతుంది.
మన మాట మంచిదైతే మన జీవితం అర్థవంతమవుతుంది.
అందుకే ఈ పాట నేటికీ సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంది.

## ఎం. వికాస్ కుమార్, ఎ. కార్తికేయన్ అద్భుత ప్రదర్శనతో రాఘవి జాతశ్రీ క్రికెట్ క్లబ్‌కు ఘన విజయం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఆల్ సెయింట్స్ సి.సి. మరియు రాఘవి జాతశ్రీ సి.సి. జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆల్ సెయింట్స్ సి.సి. జట్టు 17.4 ఓవర్లలో కేవలం 49 పరుగులకే ఆలౌటైంది. రాఘవి జాతశ్రీ సి.సి. బౌలర్లలో ఎం. వికాస్ కుమార్ 6.4 ఓవర్లలో కేవలం 3 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా, ఎ. కార్తికేయన్ 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించారు.50 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాఘవి జాతశ్రీ సి.సి. జట్టు కేవలం 11.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. సిద్ధస్మరణ్ బోయిని 2 ఫోర్లతో 34 పరుగులు చేసి జట్టు ఘన విజయంలో కీలక పాత్ర పోషించారు.ఈ ఘన విజయం సందర్భంగా కోచ్‌లు టి.కె. నాగరాజ్, జె. సాయి లక్ష్మణ్, రేవంత్ సాయి, జట్టు కార్యదర్శి శ్రీమతి టి. దీపిక క్రీడాకారులను అభినందించారు.

## ప్రతీక్ రాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన.. అద్విత్ కార్తికేయకు 5 వికెట్లు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా భారత్ సి.సి. -- తిరుమల సి.సి. జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.భారత్ సి.సి. 3 వికెట్ల తేడాతో ఘన విజయం టాస్ గెలిచిన భారత్ సి.సి. తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన తిరుమల సి.సి. జట్టు 36.1 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. భారత్ సి.సి. బౌలర్ ఎం. అద్విత్ కార్తికేయ అద్భుతంగా బౌలింగ్ చేసి 10 ఓవర్లలో 34 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.157 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ సి.సి. జట్టు 36.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.సి. ప్రతీక్ రాజ్ 65 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 52 పరుగులు చేసి భారత్ సి.సి. విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్రతీక్ రాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పాటు అద్విత్ కార్తికేయ 5 వికెట్ల ప్రదర్శన భారత్ సి.సి.కు ఘన విజయాన్ని అందించాయి.

## ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఘన సన్మానం

**హైదరాబాద్,ముషీరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:**



నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి క్రిస్ హోలీ స్పిరిట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ గంగపుత్ర ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో సిద్ధంశెట్టి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో రామచందర్, ఆర్కే ప్రసాద్ అధ్యక్షతన ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఘన అభినందన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహా, కలిసేటి భీమ్‌రాజ్, నిమ్స్ సెక్యూరిటీ రిటైర్డ్ అధికారి బంగారి ఉమేష్, ముఠా నరేష్, విద్యాసాగర్, సాయి, హనుమంతు, పూసరాజు, నాగుల ప్రకాష్, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో సుప్రసిద్ధ దివ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నగలు అదృశ్యం పై సీబీఐతో విచారణ జరిపించాలి.

**•సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ లీడర్ పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి.**





భక్త రామదాసు ఎంతో భక్తి శ్రద్ధ లతో విశ్వాసం కలిగి తన జీవితం ధారపోసి శ్రీ సీతా రామ చంద్ర లక్ష్మణ స్వామి వార్లకుచేయించిన అలనాటి మేలిమి బంగారు నగలు వజ్ర వైడు ర్యా లు మణి మాణిక్యాలు చేయించి , శ్రీరామ సేవలో పాల్గొన్న మహనీయులు భక్త రామదాసు గారు పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లుగా
జైలు జీవితం గడిపారు భక్త రామదాసు.
భక్త రామదాసు గారుతన భక్తి తపస్సు లతో ఆరాధించిన శ్రీ సీతా రామలక్ష్మణ స్వామి వార్లునడయాడిన పుణ్యభూమి భద్రాచలం ప్రసిద్ధ దివ్య క్షేత్రం గా విరాజిల్లు తున్నది.
భక్త రామదాసు ను గోల్కొండ జైలు నుండి విడుదల చేయుటకు ఆరు లక్షల వర హ లు , (బంగారురామమా డలు) రామోజీ లక్ష్మోజీలు(రామ లక్ష్మణులు) నైజాం
నవాబ్ తానీషా కు చెల్లించి భక్త రామదాసు ను చెరసాలనుండి విడిపించడం జరిగింది.
భక్తరామదాసువందలకోట్ల రూపాయల
తో శ్రీ సీతా రామ చంద్ర స్వామి వార్లకు చేయించిన అత్యంత విలువైన
నగలు, ప్రస్తుతం వున్నవి, స్వామివార్లకుఅలంకరించుచున్న ఆభ రణాలు, అధికారుల అధీనం లో ఉన్నవి గిల్ట్ నగ లా, డూప్లికేట్ శీలవ స్త్రీభుఎ స్త్రశీశ్రీస న గలా? విచారణ సీబీఐ జుణ ద్వారావిచారణ చేపట్టాలని గౌరవ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్య కాంత్
గారి కి, హైకోర్టు చీఫ్ జస్టిస్ాఖ సింగ్ గారికి, గౌరవ ప్రధాన
మంత్రి నరేంద్ర మోడీ గారికి,
ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారికి వినతి
పత్రాలు పంపినట్లు
సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా.
శ్రీనివాస్ రెడ్డి తెలియ చేశారు.
ఒరిజినల్ నగలు మాయం చేసినది ఏఅధికారుల హయాం లో జరిగింది, ఏ ప్రభుత్వం హయాంలో జరిగింది సీబీఐ జుణ విచారణ జరిపి నిజం నిగ్గు తేల్చాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.
తిరుమల తిరుపతి దేవస్థానం నగల మాయం జరిగినట్లు గానే భద్రాచలం దేవస్థానం నగల మాయం జరిగినట్లు భక్తులు ప్రజలు నమ్ముతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.
దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన రామయ్య నగల మాయం కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక మనోభావాలు దెబ్బ తింటాయని పిట్టా తెలిపారు. సిబిఐ జుణ విచారణ చేపట్టి నిజాలు వాస్తవాలు బయటకు రావాలని వందల కోట్ల రూపాయలు పురాతన నగలు వజ్ర వైడు ర్యా లు మణి మాణిక్యాలు విదేశాల్లో ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తిరిగి తెప్పించి శ్రీ సీతా రామ చంద్ర లక్ష్మణ స్వామి వార్లకి సమర్పించాలని, ఈ విధంగా భక్తుల మనోభావాలకు న్యాయం చేయాలని దోషుల కు కఠినంగా శిక్షలువిధించా లని ప్రజలు భక్తులు కోరుతున్నట్లు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డితెలిపారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్





**•ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో మొక్కలు నాటిన కలెక్టర్**

ఉబ్బనపల్లి ప్రసాద్ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు
ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించి అవి మనుగడ సాగించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం రక్షణ కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు విద్యార్థులు తమ ఇళ్ల వద్ద పాఠశాల ఆవరణల్లో పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణలో ఎంతో కీలకమైన మార్పు తీసుకురాగలమన్నారు
ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పచ్చదనం ఎంతో అవసరమని తెలిపారు జిల్లాలోని ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులు సమష్టిగా కృషి చేసి వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు
ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాఠశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కొరకు ప్రయత్నించే అభ్యర్థులకు ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ 7,437 పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యువత సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్




ఉబ్బనపల్లి ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలోని సివిల్ ఏఆర్ టీజీఎస్పీ విభాగాలతో పాటు ఎస్పీఎఫ్ జైళ్ల శాఖ ఫైర్ విభాగాల్లో సుమారు 7,437 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల సాధనలో తోడ్పడేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు జిల్లాలోని పేద గ్రామీణ గిరిజన మరియు మారుమూల ప్రాంతాలకు చెందిన యువతి యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు
ఈ కోచింగ్‌లో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే రాత పరీక్షలకు సంబంధించిన శిక్షణతో పాటు పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఫిజికల్ ట్రైనింగ్ ఉచితంగా అందించబడుతుందని తెలిపారు అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించబడుతుందని చెప్పారు పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు 26-08-2026 నుండి 31-08-2026 వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వబడిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి సమర్పించాలని సూచించారు
మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు
కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అర్హులైన మరియు ప్రతిభావంతులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు 06-09-2026 (ఆదివారం) నాడు కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు భద్రాచలం అలాగే మణుగూరు పట్టణాలలో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ అర్హత పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు
స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ శిక్షణా కేంద్రం మరియు ఇతర పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా ప్రకటిస్తామని వెల్లడించారు సమాచారం కొరకు ఎస్బి శ్రీశ్రీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మొబైల్ నెంబర్ 8712682013 సంప్రదించవలసినదిగా తెలియజేశారు
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకున్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో కృషి చేసి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్‌ను ప్రతి అభ్యర్థి వినియోగించుకోవాలని కోరుతున్నాను" అని ఆకాంక్షించారు.

## వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన చేర్యూకర్ సర్పంచ్ శ్రీనివాసులు



పర్యావరణాన్ని కాపాడుకోవడం మరియు గ్రామాన్ని పచ్చదనంతో నింపడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చేర్యూకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పిలుపునిచ్చారు, మంగళవారం చేర్యూకర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటారు, అనంతరం సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క సంరక్షించి మహా వృక్షాలుగా పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది, రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత ఆవశకమని అన్నారు, గ్రామ ప్రజలందరూభాగస్వాములై ఇండ్ల ఆవరణంలో ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి చేర్యూకర్ గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ శ్రీనివాసులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్,గ్రామపంచాయతీ కార్యదర్శి బాలురాజు, ఏపీవో ఈశ్వర్, వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, రమేష్, జంగయ్య, బాలకృష్ణ,కృష్ణయ్య మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు బెల్టులు టైలు బూట్లను అందజేసిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెల్టు,టై,ఐడి కార్డు, బూట్లు,చేర్యూకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చెరుకూరి రామరాజు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు, అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి అన్ని వసతులతో ప్రైవేటు పాఠశాలలకు సమానంగా చదువుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు,విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు, వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, రమేష్, జంగయ్య, మరియు ప్రధానోపాధ్యాయురాలు మౌనిక, ఉపాధ్యాయురాలు గీత పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ రెండో దశలో మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలి

**•మునుగోడు నియోజకవర్గంలో నాంపల్లి మండలం ప్రథమ స్థానంలో ఉండాలి**
**•కత్తి రవీందర్ రెడ్డి**
**•బూత్ స్థాయి ఏజెంట్లు గ్రామవార్డు ముఖ్యనేతలు తప్పనిసరిగా హాజరుకావాలి**



నాంపల్లి.ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన ప్రతి గ్రామం ప్రతి వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు మండల గ్రామ వార్డు ముఖ్యనేతలు తప్పనిసరిగా హాజరై ప్రక్రియను పర్యవేక్షించాలని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కత్తి రవీందర్ రెడ్డి సూచించారు ఈ సమావేశాల్లో సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటివరకు జరిగిన డిజిటలైజేషన్ వివరాలతో పాటు మరణించిన ఓటర్లు మ్యాపింగ్ కాని ఓటర్లు మార్పులు చేర్పులు అవసరమైన ఓటర్ల వివరాలను చదివి వినిపించనున్నారని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల నుంచి హాజరుకాని ఓటర్లు వలస వెళ్లిన ఓటర్లు మరణించిన ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల జాబితాను తీసుకుని పరిశీలించాలని ఆయా ఓట్లు ఎందుకు తొలగించబడ్డాయనే కారణాలను అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు అదేవిధంగా మ్యాపింగ్ కాని ఓటర్లు మార్పులు చేర్పులు అవసరమైన ఓటర్లకు సంబంధిత నోటీసులు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని తిరిగి బూత్ స్థాయి అధికారులకు అందజేసే ప్రక్రియను ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ బాధ్యతగా నిర్వహించాలని అన్నారు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను గుర్తించి వారిని నూతన ఓటర్లుగా నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియ మొదటి దశలో కష్టపడి పనిచేసి మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిపిన బూత్ స్థాయి ఏజెంట్లు నాయకులు రెండో దశలో మరింత సమన్వయంతో పనిచేసి మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అలాగే మునుగోడు నియోజకవర్గంలో నాంపల్లి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కత్తి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మరియు చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి



ప్రతి మంగళవారం
టీజీఎస్ ఆర్టీసీ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది268వారం
పూలమాలము ఇప్పిచ్చినవారు ధర్మేందర్ కండక్టర్ సిద్ధు కండక్టర్ లక్ష్మి కండక్టర్ ఎం వెంకన్న డ్రైవర్ శీను కండక్టర్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

## కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వేటు తప్పదా?.. పీసీసీకి అందిన నివేదిక

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.
నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 26, 2026
www.trinetnews.com

# డివిజన్ లియాఫి ఈసి మెంబర్‌కు ఘన సన్మానం

**•లియాఫి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఐలేని రాజేశ్వర్ రెడ్డి**

జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్‌లో మంగళవారం జగిత్యాల బ్రాంచి లియాఫి ఆధ్వర్యంలో ఈసీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో లియాఫి బ్రాంచికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు చర్చించారు. ముఖ్యంగా సంస్థ బలోపేతం, సభ్యుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జోనల్ మెంబర్ నల్ల సత్తయ్య, కరీంనగర్ డివిజన్ ఈసీ మెంబర్ ఐలేని రాజేశ్వర్ రెడ్డిలను జగిత్యాల లియాఫి బ్రాంచి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఇద్దరు ప్రతినిధులకు లియాఫి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ డివిజన్ ఈసీ మెంబర్ ఐలేని రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో డివిజన్ ఈసీ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. లియాఫి సభ్యుల సమస్యలను పరిష్కరించడమే తన



ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "జోనల్ పరిధిలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను. అలాగే డివిజన్ పరిధిలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను బ్రాంచి ప్రతినిధుల సహకారంతో సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. లియాఫి సభ్యుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణతో పాటు సంస్థను మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యుల మధ్య సమన్వయం, ఐక్యత ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి సభ్యుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జోనల్ ఈసీ మెంబర్ నల్ల సత్తయ్య మాట్లాడుతూ జోనల్ పరిధిలోని సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బ్రాంచి స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. సమావేశంలో లియాఫి బ్రాంచ్ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు. సభ్యుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తూ, సంస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల లియాఫి బ్రాంచి అధ్యక్షులు ఏనుగుర్తి వెంకటస్వామి, సెక్రటరీ గుండ నాగరాజు, కోశాధికారి కట్ట నర్సయ్య, మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, డివిజన్ ఉపాధ్యక్షులు సత్యం, గుండయ్య, జాయింట్ సెక్రటరీ భూమన్న, ఈసీ మెంబర్స్ మహేష్, స్వప్న, లియాఫి సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రేగా కాంతారావు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: పేరం వెంకటేశ్వర్లు.

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం, బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేగా కాంతారావుపై నమోదైన కేసులను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని పేరం వెంకటేశ్వర్లు అన్నారు. మహిళ ఫిర్యాదు చేసి కేసు పెడితే ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సంబంధం ఏమిటో రేగానే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నిందలు వేయడం



సరికాదన్నారు. రేగా కాంతారావు మాట్లాడే తీరు, వరుష పదజాలం ఉపయోగించడం ఆయన రాజకీయ సంస్కృతిని తెలియజేస్తోందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. రాజకీయంగా తాను అంత సమర్థుడినని భావిస్తే పినపాక నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో ఆయనను ఎందుకు తిరిగి గెలిపించలేదో ఆలోచించుకోవాలని అన్నారు. పినపాక నియోజకవర్గంలో హడావుడి రాజకీయాలు చేయడం తప్ప రేగా కాంతారావు సాధించింది ఏమీ లేదని పేరం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆయన వ్యవహారశైలిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచు లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యత కోసం వన మహోత్సవం.

పినపాక మండలం, భూపాలపట్నం గ్రామంలో సర్పంచ్ తోలెం స్వప్న ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ తోలెం స్వప్న, ఉప సర్పంచ్ నిట్టా శిరీష మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోలెం స్వప్న మాట్లాడుతూ పచ్చదనం పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు, పరిసరాలు, పాఠశాలల ఆవరణల్లో విరివిగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే




కాకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అరుణ శ్రీ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం.

పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు ఆగస్టు 31 చివరి గడువు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రామిరెడ్డి తెలిపారు. మంగళవారం పినపాక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద మాట్లాడుతూ చదువు మధ్యలో ఆగిపోయిన వారికి మరో అవకాశం కల్పించేందుకు పినపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, విద్యాభ్యాసాన్ని కొనసాగించాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓపెన్ విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేకపోయిన వారికి ఓపెన్ విద్యా




విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన 15 ఏళ్లు నిండిన మహిళలు, యువత, అంగన్వాడీ, వెలుగు సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ పూర్తి చేయడం ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యను మధ్యలో మానేసిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యార్హతలను మెరుగుపరచుకోవాలని కోరారు. సెలవు రోజుల్లో తరగతులకు హాజరై పరీక్షలు రాసి ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లు పొందవచ్చని తెలిపారు.

# ముదిగుంట గ్రామంలో వనమహోత్సవం,

మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతి వ్యక్తి కృషి చేయాలని జైపూర్ మండలం ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్ పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 లో భాగంగా ముదిగుంట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చునని, చెట్ల ద్వారా మానవులకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన ఆహారం, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ముదిగుంట గ్రామాన్ని పచ్చదనంలో అగ్రస్థానంలో ఉంచడానికి గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తి సంధ్యారాణి-




పెద్దిరాజు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు బొల్లంపల్లి కిరణ్ గౌడ్, ప్రజలు పాల్గొన్నారు

## కూకట్ పల్లి మండలంలో 22ఏ, హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకంపై స్థానిక ప్రజలతో.. ప్రజా ప్రతినిధుల సమావేశం.



కూకట్ పల్లి మండలంలోని పలు కాలనీలను 22 ఏ లో చేర్చి నిషేధ భూములుగా మార్చడం, హౌసింగ్ బోర్డు స్థలాలను అమ్ముకోవడం వంటి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీలకతీతంగా సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ఈనెల26న (బుధవారం)ఉదయం 9 గంటలకు వసంత నగర్ డివిజన్ లోని ఎన్.ఆర్.ఎస్.ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించే ఈ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు , కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ ఎమ్మెల్యే, లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ హాజరు అవుతున్నారు. పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని కెపిహెచ్బి కాలనీ, వసంత నగర్, బాలాజీ నగర్, కైత్లాపూర్, మూసాపేట్ డివిజన్ల పరిధిలోని 22ఏ బాధిత కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, స్థానికులు, యువకులు, మహిళలంతా కలిసి వచ్చి . రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల గోడు వినిపించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక.



ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ సూచన మేరకు పినపాక మండల ఇంచార్జ్ వల్లే పోగు వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ పినపాక మండల అధ్యక్షులుగా తోకల సాయికుమార్ మాదిగ ,గౌరవాధ్యక్షులుగా సోంపెల్లి తిరుపతి మాదిగ ఉపాధ్యక్షులు పూస వెంకటేశ్వర్లు మాదిగ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కాళ్ల సతీష్ మాదిగ, అధికార ప్రతినిధి మంద కార్తిక్ ,ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి సతీష్ మాదిగ,ప్రచార కార్యదర్శి పుల్లెపోకు రాము మాదిగ ,సహాయ కార్యదర్శి బాచి పోగు ప్రవీణ్ మాదిగ ,కోశాధికారి సోంపల్లి కుమారస్వామి ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా వరికిల గోపయ్య,,సోంపల్లి ముత్తేష్, సోంపల్లి ప్రభుదేవ్ ,సోంపల్లి సిసింద్రీ ,వద్దిరి ముత్తయ్య ,వరికిల రవి , నలందనరి వెంకన్న ,వరికిల్ల వీరరాజు,సోంపల్లి ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన తోకల సాయికుమార్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గా పినపాక మీూూ పాయం వెంకటేశ్వర్లు.

**సభ్యులు గా భద్రాచలం మీూూ డా,తెల్లం వెంకట్రావు నియామకం..**

తెలంగాణ రాష్ట్రంలోనిట్రైబల్ ప్రజలవెల్ఫేర్ కోసం పథకాలు రూపొందించి అమలు చేయడం కోసం ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ నియామకం జరుగుతుంది. ఈ నియామకంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మ న్గాపినపాక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు, సభ్యులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఈ ప్రాంత గిరిజన ప్రజలు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ పథకాలు రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించాలని ట్రైబల్స్ కోరుతున్నారు. చైర్మన్ పాయం. వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల రవికుమార్ తెలిపారు.

## నేడే నాగార్జునసాగర్ డ్యాంలో నీటి విడుదల--- పల్నాడు జిల్లా కలెక్టర్

**హెచ్చరిక: పశు, పిల్లల ఆటతీరు, వ్యవసాయ మోటర్లు నిలిపివేయండి**

నాగార్జునసాగర్, 26 ఆగస్టు 2026 --- జిల్లా కలెక్టర్ పల్నాడు నేతృత్వంలో నీటి విడుదల ఏర్పాట్లు చేపట్టగా, స్థానికుల హితార్థంగా ముఖ్య హెచ్చరికలు విడుదలయ్యాయి. దేవరాజు కలెక్టరేట్ అధికారుల ప్రకారం, నేడు ఉదయం 10 గంటలకు నాగార్జునసాగర్ డ్యాంలో నీటి విడుదల చర్య ప్రారంభమవుతుంది. ప్రజా భద్రతకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ తెలిపారు: పోలీస్, రెవెన్యూ, నీటి వనరుల విభాగాలు సమన్వయంగా, డ్రోన్ వీడియోలతో పాటు పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అనుసరించవలసిన గైడ్‌లైన్లు ఇవి:పూర్తి నీటి విడుదల సమయంలో పశువులను డ్యామ్ తీరాలకు తీసుకు రావద్దు.పిల్లలను నీటిలో స్నానం లేదా ఆటకు పంపరాదు.వ్యవసాయ పనుల కోసం మోటర్‌లు లేదా ఇంజిన్లను వాడకూడదు.ప్రతి గ్రామంలోని కార్యదర్శులు, పంచాయతీ సభ్యులు ద్వారా ఈ నియమాలను దండోరా (ఘంటచీరు/పేడల ద్వారా) ద్వారా తెలియజేస్తారు.అప్రమత్తతకు లోనైన ఏదైనా వ్యక్తులంటే స్థానిక పోలీస్ లేదా రెవెన్యూ అధికారులకు వెంటనే సూచించవలసిందిగా కోరారు. పెట్రోలింగ్ బృందాలు మరియు అంబులెన్స్ సదుపాయాలు అప్‌డేట్ చేయబడ్డాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే ఈ నీటి విడుదల కార్యక్రమం సురక్షితంగా, గెలాక్సీల్గా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలను ఈ హెచ్చరికను గౌరవించి సముచిత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తూ తెలిపారు.

## మింట్ కాంపౌండ్‌లో పవర్ ఎగ్జిబిషన్--2026 విజయానికి కృషి చేసిన ఉద్యోగులకు సన్మానం

హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా ఆగస్టు 22, 23, 24 తేదీలలో టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ ఎగ్జిబిషన్--2026 ఘన విజయాన్ని సాధించింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రదర్శనకు విద్యార్థులు, యువత, విద్యుత్ రంగ నిపుణులు, ప్రజలు విశేషంగా హాజరై విద్యుత్ రంగ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలపై అవగాహన పొందారు.పవర్ ఎగ్జిబిషన్--2026 విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు మరియు సిబ్బందిని నేడు హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వహణలో భాగస్వాములైన ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేశారు.

# లాభాల్లో ముగిసిన సూచీలు.. 24,300 ఎగువకు నిఫ్టీ



దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం . అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, చమురు ధరలు అధిక స్థాయి వద్ద స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ.. సూచీలు లాభాల బాట పట్టాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో సోమవారం సెషన్ నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు లాభాల్లో ముగిశాయి.




| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 77,656.09 | 24,334.55 |
| +286.98 (+0.37%) | +115.50 (+0.48%) |

| | | |
|---|---|---|
| ₹ | రూపాయి / డాలర్ మారకం విలువ | 95.40 |
| | బ్రెంట్ క్రూడ్ ధర (ప్రతి బ్యారెల్) | $89.52 డాలర్లు |
| | బంగారం ధర (ప్రతి ఔన్స్) | $4,634.43 డాలర్లు |

## సెన్సెక్స్ 30లో..

**లాభాల్లో ముగిసిన ప్రధాన షేర్లు:**

- రిలయన్స్ ఇండస్ట్రీస్
- టాటా స్టీల్
- ఐటీసీ
- ఎల్ అండ్ టీ
- ఇన్ఫోసిస్
- టీసీఎస్
- కోటక్ మహీంద్రా బ్యాంక్

(మరిన్ని...)

**నష్టాల్లో ముగిసిన షేర్లు:**

- ఎయిర్‌టెల్
- హెచ్‌సీఎల్
- పవర్ గ్రిడ్
- బజాజ్ ఫిన్‌సర్వ్
- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
- హిందూస్థాన్ యూనిలీవర్

(తప్ప...)

## మార్కెట్ విశ్లేషణ:

అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 89.52 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,634.43 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయ మార్కెట్‌లో పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.



# 73 బి.డా. నిధులొచ్చాయ్



రూపాయి విలువ క్షీణతను నివారించేందుకు, విదేశీ కరెన్సీ ముఖ్యంగా డాలర్లను ఆకర్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) జూన్ 8న ప్రారంభించిన ఫారెక్స్ స్వాప్ సదుపాయం కింద ఈనెల 21 వరకు 73 బిలియన్ డాలర్ల నిధులు వచ్చాయి. ఇందులో ఎఫ్‌సీఎన్ఆర్ (బి) డిపాజిట్లే 65.40 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ప్రవాసులు, విదేశీ డిపాజిటర్లు భారీగా ఆసక్తి చూపడమే ఇందుకు కారణమని ఆర్థిక శాఖ తెలిపింది. ఈనెల 31తో ఈ పథకం ముగియనుంది. పథకం ముగిసేలోపు 80 బిలియన్ డాలర్ల వరకు విదేశీ కరెన్సీ రావచ్చని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అంచనా వేశారు.

# దూసుకెళ్లిన లలితా జువెలరీ షేర్లు



లలితా జువెలరీ మార్ట్ షేరు, ఇష్యూ ధర రూ.201తో పోలిస్తే బీఎస్ఈలో 31.99% లాభంతో రూ.265.30 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 36.46% దూసుకెళ్లి రూ.274.30 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది. చివరకు 23.58% పెరిగి రూ.248.40 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.13,903.19 కోట్లుగా నమోదైంది.

# భారత్,అమెరికా రక్షణ ఒప్పందాలు మరింత బలోపేతం

## టీఎల్‌ఎంఏఎల్‌ను సందర్శించిన అమెరికా రాయబారి సెర్గియో గోర్

భారత్, అమెరికా దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, పారిశ్రామిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్‌ఎంఏఎల్) ప్లాంటును ఆయన సందర్శించారు. భారత వైమానిక దళానికి అవసరమైన సుమారు 80 మధ్య శ్రేణి ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంటీఏ) కొనుగోలుకు సంబంధించిన రూ. వేల కోట్ల టెండర్ రేసులో లాక్‌హీడ్ మార్టిన్ నిలిచిన నేపథ్యంలో, ఈ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్లాంట్‌లో తయారవుతున్న సీ-130జ్జట సూపర్ హెర్క్యులస్ విమాన తోక భాగాల (ఎంపైనేజ్) ఉత్పత్తి విభాగాన్ని గోర్ పరిశీలించి, మాట్లాడారు. అమెరికా, భారత్ రక్షణ దళాలు ఉపయోగిస్తున్న సీ-130జే విమాన కీలక నిర్మాణ భాగాలను భారతీయ ఇంజినీర్లు, కార్మికులు ఇక్కడే తయారు చేయడం.. రెండు దేశాల రక్షణ సహకారానికి బలమైన నిదర్శనమని ప్రశంసించారు. 'ఈ భాగస్వామ్యం అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో



కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. సురక్షితమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం రెండు దేశాల భాగస్వామ్యం ఎంతో కీలకమ'ని అన్నారు.

### 2010లో ప్రారంభం

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్), లాక్‌హీడ్ మార్టిన్ సంయుక్త భాగస్వామ్య సంస్థ 2010లో ప్రారంభమైంది. అమెరికాలో తయారయ్యే సీ-130జే విమానాలకు తోగ భాగాలను ఈ సంస్థ సరఫరా చేస్తోంది. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద సీ-130జే రవాణా విమానాలు 12 అందుబాటులో ఉన్నాయి. భారత వైమానిక దళం పాత రవాణా విమానాల స్థానంలో దాదాపు 80 కొత్త ఎంటీఏలను కొనుగోలు చేయనుంది. ఈ కాంట్రాక్టు కోసం లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన సీ-130జ్జటతో పాటు, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ సి-390 మిలీనియం, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎ-400ఎమ్ విమానాలు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. ఈ భారీ ఆర్డర్ దక్కించుకునేందుకు తాము సన్నద్ధంగా ఉన్నామని, ఉత్పత్తిని వేగంగా పెంచేందుకు హైదరాబాద్ ప్లాంట్ అనుకూలంగా ఉందని టాటా-లాక్‌హీడ్ సంస్థలు పేర్కొన్నాయి.

### త్వరలోనే ఎంఆర్‌ఓ సేవలు

విమానాల మరమ్మతు, నిర్వహణ సేవలకు సంబంధించిన (ఎంఆర్‌ఓ) కేంద్రాన్ని డిసెంబరు నాటికి అందుబాటులోకి తెస్తామని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏసీఎల్) సీఈఓ, ఎండీ సుకరన్ సింగ్ వెల్లడించారు. 2027 ఏప్రిల్ నాటికి సర్వీసింగ్ కోసం తొలి విమానం ఈ కేంద్రానికి వస్తుందని వివరించారు. లాక్‌హీడ్ మార్టిన్ ఎయిర్ మొబిలిటీ అండ్ మారిటైమ్ మిషన్స్ వైస్ ప్రెసిడెంట్ ట్రిష్ పేగన్ మాట్లాడుతూ.. మార్కెట్లోకి కొత్తగా వచ్చినవారు తమ సాంకేతికతకు నకళ్లు తయారు చేయాలని చూస్తున్నారని.. దశాబ్దాల కాలంగా తాము సాధించిన ఫలితాలు, నైపుణ్యం తమ సొంతం అని వ్యాఖ్యానించారు.




# పే స్లిప్‌లు లేకుండా వ్యక్తిగత రుణం పొందే మార్గాలివే..

వ్యక్తిగత రుణాన్ని పొందడానికి మంచి క్రెడిట్ హిస్టరీ, మెరుగైన క్రెడిట్ స్కోరు, ఆదాయ రుజువు, పాన్ కార్డు, పే స్లిప్‌లను అందించాల్సి ఉంటుంది. రుణాన్ని తిరిగి చెల్లించగలరని రుణ సంస్థకు హామీ ఇవ్వడానికి ఇవన్నీ తప్పనిసరి. కానీ, రుణ సంస్థలు ఇప్పుడు ప్రత్యామ్నాయ క్రెడిట్ సాధనాలను ఉపయోగిస్తున్నాయి. దీనివల్ల అసంఘటిత ఆదాయ మార్గాలు ఉన్న లేదా స్వయం ఉపాధి పొందుతున్న దరఖాస్తుదారులు కూడా రుణం పొందొచ్చు. మీరు రుణం పొందడానికి పే స్లిప్ లేకపోయినా చెల్లింపులు చేసే సామర్థ్యానికి సంబంధించిన విశ్వసనీయమైన రుజువును సమర్పించడమే ఇక్కడ కీలకం.

**మారుతున్న ఆర్జన తీరు**

ప్రస్తుతం వ్యక్తిగత రుణం పొందేవారికి ఉద్యోగం ద్వారానే ఆదాయం ఉండాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆధునిక కార్యకలాపాలు వేగంగా మారుతున్నాయి. ఫ్రీలాన్సర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు, గిగ్ వర్కర్లు గణనీయమైన ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. బ్యాంకులు సాధారణంగా అడిగే ఆదాయానికి సంబంధించిన పే స్లిప్ వీరి వద్ద ఉండదు. ఇది మీ విషయంలో కూడా వర్తిస్తే, మీ లోన్ దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని ఆందోళన చెందక్కర్లేదు. మీకు మంచి క్రెడిట్ స్కోరు, బలమైన చెల్లింపుల చరిత్ర లేదా ఇతర ఆమోదయోగ్యమైన ఆదాయ రుజువులు ఉంటే వ్యక్తిగత రుణం పొందొచ్చు.

**ఐటీఆర్**

మీరు పే స్లిప్ చూపించలేకపోతే, మీరు ఆదాయం సంపాదిస్తున్నారని నిరూపించే మరేదైనా రుజువును రుణ సంస్థకు చూపించాలి. ఇందుకు ఆదాయపు పన్ను రిటర్న్‌లు (×ు=) ప్రత్యామ్నాయం. గత రెండు సంవత్సరాల మీ ×ు= పత్రాలను సమర్పించడం ఆదాయానికి పక్కా రుజువుగా పనిచేస్తుంది. స్వయం ఉపాధి నిపుణుల కోసం చార్టర్డ్ అకౌంటెంట్ ధ్రువీకరించిన ఆదాయ నివేదిక గణన కూడా చెల్లుబాటు అయ్యే రుజువుగా ఉపయోగపడుతుంది.

**క్రెడిట్ స్కోరు**

మీకుండే క్రెడిట్ స్కోరే మీ ఆర్థిక ప్రతిష్ఠ. పేస్లిప్‌లు లేనప్పుడు, బ్యాంకు నిర్ణయం తీసుకోవడంలో మీ సిబిల్ స్కోరు ప్రాథమిక అంశంగా మారుతుంది. 750 కంటే ఎక్కువ ఉన్న సిబిల్ స్కోరు, పే స్లిప్ లేకుండా రుణం పొందే మీ అవకాశాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. అధిక సిబిల్ స్కోర్ కలిగి ఉండడం మీరు క్రమశిక్షణతో క్రెడిట్‌ను వినియోగిస్తున్నారని, మీ బకాయిలన్నింటినీ సకాలంలో చెల్లిస్తున్నారని అర్థం. కాబట్టి, బ్యాంకులు పే స్లిప్ లేకపోవడాన్ని అంతగా పట్టించుకోకుండా ఉండడానికి మీ క్రెడిట్ నివేదికలో డిఫాల్ట్స్ లేదా ఆలస్య చెల్లింపులు లేకుండా చూసుకోండి.

**బ్యాంకు స్టేట్‌మెంట్లు**

వ్యక్తిగత రుణం ఇచ్చేటప్పుడు బ్యాంకులు మీకు సంబంధించిన గత 6-12 నెలల బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా క్షుణ్ణంగా పరిశీలించొచ్చు. ఇందుకుగానూ రుణసంస్థలు మీ బ్యాంకు ఖాతాలో సగటు నెలవారీ నిల్వలను పరిగణనలోకి తీసుకుంటాయి.

మీరు వ్యాపారం చేస్తున్నట్లయితే, అది కనీసం 3 ఏళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తోందనడానికి రుజువుగా జీఎస్టీ, రిజిస్ట్రేషన్ లేదా షాప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సర్టిఫికెట్‌ను చూపించవచ్చు.

# విజయ్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా: యశ్



తమిళనాడు సీఎం విజయ్‌పై నటుడు యశ్ ప్రశంసలు కురిపించారు. ఆయన క్రమశిక్షణను కొనియాడారు. యశ్ ప్రధానపాత్రలో నటించిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చెన్నైలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యశ్ మాట్లాడారు."విజయ్ నుంచి చాలా నేర్చుకున్నా. ఆయన కమిట్‌మెంట్, ప్రజల నుంచి సొంతం చేసుకున్న ప్రేమ చూసి ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటా. ఏ రంగంలో ఉన్నా ప్రజలు ఎప్పుడూ ఆయన్ని అభిమానిస్తూనే ఉంటారు. ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రిని చేశారు. ఆయన కూడా అంతే అంకితభావంతో పాలిస్తున్నారు. సినిమాల్లోనే కాకుండా పాలిటిక్స్‌లోనూ ఆయన ఓ కొత్త ట్రెండ్ సెట్ చేశారు. ఆయన పాలనలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందన్న నమ్మకం ఉంది" అని యశ్ అన్నారు.ఇక తమిళ ప్రజలు తనపై చూపే ప్రేమకు రుణపడి ఉంటానని యశ్ అన్నారు.'కేజీఎఫ్' రిలీజ్ సమయంలో తాను భయపడ్డానని.. కానీ, మంచి విజయాన్ని అందించారని తెలిపారు. కథ బాగుంటే భాషతో సంబంధంలేకుండా తమిళ ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. 'జననాయగన్' లీక్ అయినప్పుడు నిర్మాత ఎంతో బాధపడ్డారని.. తమిళ ప్రజలు ఆ సినిమాను ఆదరించి ఆయనకు మద్దతుగా నిలిచారని తెలిపారు.

# అప్పుడే నాలోని చిత్రకారిణిని మేల్కొలుపుతా



వైవిధ్యభరితమైన కథలకు చిరునామాగా నిలుస్తూ.. నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పిస్తూ వరుస విజయాలతో జోరు చూపిస్తోంది నటి సాయిపల్లవి. అయితే ఆమెలో సహజ నటితో పాటు ఓ అద్భుతమైన చిత్రకారిణి కూడా ఉందంట. కానీ, తనలోని ఆ మరో కళని నైట్ షూట్స్‌లోనే చూసే అవకాశముందని చెబుతోంది. దీనికి వెనకున్న ఆసక్తికర విషయాన్ని తను ఇటీవల పంచుకుంది."నాకు రాత్రిపూట చిత్రీకరణలు సవాల్‌గా అనిపిస్తాయి. ఎందుకంటే నేను నిద్రకి ఆగలేను. అందుకే నైట్ షూట్స్‌లో మేల్కొని ఉండేందుకు నాలోని చిత్రకారిణికి పని చెబుతుంటా. నా బ్యాగ్‌లో ఎప్పుడూ డ్రాయింగ్ బుక్, స్కెచెస్, క్రేయాన్స్ కచ్చితంగా ఉంటాయి. రాత్రిపూట షూట్స్‌లో నిద్రొస్తుందంటే చాలు.. వెంటనే ఆ బుక్ బయటకు తీసి బొమ్మలేయడం.. వాటికి రంగులు దిద్దడం లాంటివి చేస్తుంటా. అలా నన్ను నేను పెయింటింగ్‌లో బిజీగా ఉంచడం వల్ల నిద్ర దరి చేరకుండా ఉంటుంది. అలా ఇప్పటి వరకు చాలా డ్రాయింగ్ బుక్స్‌ని నింపాను" అని సాయిపల్లవి ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 'రామాయణ' సినిమాతో పాటు తమిళంలో 'ఓం', మణిరత్నం చిత్రాల్లో నటిస్తోంది.

# సంగీతమనేది వారసత్వం కాదు... వరం... జగమే సంగీతం ట్రైలర్




ఎన్ని పాశ్చాత్య సంగీత పిల్ల కాలువలు పుట్టినా, అన్నింటికీ అమ్మ శాస్త్రీయ సంగీతమే' అంటున్నారు ప్రకాశ్‌రాజ్. శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లఘుసాని, సుస్మిత శెట్టిలతో కలిసి ఆయన కీలక పాత్రలో నటించిన వెబ్‌సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ సెప్టెంబరు 4వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్ విడుదలైంది.'సంగీతమనేది వారసత్వం కాదు.. వరం.. ', 'స్వచ్ఛమైన స్వరం.. నిజమైన ప్రేమ.. పారదర్శకంగా ఉంటాయి' వంటి సంభాషణలు మెప్పిస్తున్నాయి. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల తన 'గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్' బ్యానర్‌పై దీన్ని నిర్మించారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. ఈ సిరీస్‌లో సుమన్, సిజ్జు మేనన్, షఫీ, ఝాన్సీ, రఘు బాబు, రాకెట్ రాఘవ, నాగి జబర్దస్త్, రూప లక్ష్మి తదితరులు నటించారు.ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు పల్నాటి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ.. "జగమే సంగీతం'లో అద్భుతమైన కథతో పాటు, ఆ కథకు ప్రాణం పోసే సంగీతం కూడా ఉంటుంది. ప్రేమ, ఆశలు, గుర్తింపు, జీవితం, ఫ్యామిలీ ఎమోషన్స్‌కి సంబంధించిన అంశాలను చూపిస్తుంది. ఆర్టిస్టులంతా కూడా ఈ కథకు ప్రాణం పోశారు. విశాల్ సంగీతం పాత్రలన్నింటినీ కలిపే దారంగా మారింది. ప్రేక్షకులు కేవలం సంగీతంతోనే కాకుండా, ఈ పాత్రలు సాగించే భావోద్వేగ ప్రయాణంతో కూడా కదిలిపోతారని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

# ఐపీఎస్ కావాలనుకున్నా



అవకాశం వస్తే చాలు.. సినీరంగంలోకి వచ్చి తెరపై తమని తాము చూసుకొని మురిసిపోవాలనుకుంటుంటారు చాలా మంది. కానీ బాలీవుడ్ నాయిక యామీ గౌతమ్ మాత్రం.. చిత్రపరిశ్రమకు రావాలని అనుకోలేదట. ఐఏఎస్ అధికారి కావాలని అనుకుందట. శక్తిమంతమైన పాత్రలు, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే కథానాయికీమె. తనదైన నటనతో మెప్పించే ఈ తార.. ఓ సందర్భంలో కెరీర్ తొలినాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది."కెరీర్ గురించి పలు ఆలోచనలు ఉండటంతో చిత్రపరిశ్రమ ఎప్పుడూ నా ప్రాధాన్యతగా ఉండేది కాదు. ఒక భిన్నమైన రంగంలో రాణించాలనుకుంటున్నానని నాన్నతో చెప్పా. అందుకే న్యాయశాస్త్రం కూడా చదివాను. నేను మంచి విద్యార్థినిని. నటన గురించి బయట పెద్దగా మాట్లాడేదాన్ని కాదు. కానీ సినిమాలంటే అమితమైన ఇష్టం ఉండేది. సినిమాలు చూస్తూ.. ఆ పాత్రలను నేను పోషిస్తున్నట్లు మనసులో ఊహించుకునేదాన్ని. నా ఊహలు కలలుగానే మిగిలిపోతాయనుకున్నా. ఎందుకంటే నటన దిశగా అడుగులు వేసే ధైర్యం నాకుంటుందని ఎప్పుడూ అనుకోలేదు. ఆ తర్వాత ఒక టెలివిజన్ షో కోసం ఆడిషన్ ఇవ్వమని కుటుంబ సభ్యులు, స్నేహితులు చాలా ప్రోత్సహించారు. మా నాన్న ఇంట్లోనే నా ఆడిషన్‌ను ఫోన్లో చిత్రీకరించి.. దర్శకుడికి పంపించారు"ని ఆనాటి సంగతుల్ని గుర్తుచేసుకుంది యామి. ప్రస్తుతం ఆమె 'నయీ నవేలి'తో బిజీగా ఉంది.

# నాది రాతి గుండె.. అలాంటిది 'ఇరుముడి' చూసి ఏడ్చేశా : రవితేజ




"హిందీలో రాజ్‌కుమార్ హిరాణీ చిత్రాలు చూస్తే భావోద్వేగంతో కన్నీళ్లు వచ్చేస్తాయి. తెలుగులో అలాంటి భావోద్వేగానికి గురి చేసిన సినిమా 'ఇరుముడి" అన్నారు కథానాయకుడు రవితేజ. ఆయన.. ప్రియా భవానీ శంకర్ జంటగా నటించిన ఈ సినిమాని శివ నిర్వాణ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. బేబీ నక్షత్ర, సాయికుమార్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలై విజయవంతంగా నడుస్తోంది. సోమవారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హీరో రవితేజ మాట్లాడుతూ.. "కరోనా సమయంలో ఓటీటీలో తమిళ, మలయాళ సినిమాలు చూసి.. ఇలాంటి కథలు మనకు రావేంటని అనుకునేవాళ్లం. ఇప్పుడీ చిత్రం ఆ మూలాలున్న కథతోనే వచ్చింది. నిజానికి నాది రాతి గుండె. నాకు సాధారణంగా ఏడుపు రాదు. అలాంటిది ఈ చిత్రం చూసి ఏడ్చేశాను. శివ నాకు ఈ కథ, త్రినాథ్ పాత్ర చెప్పి.. టైటిల్ వినిపించగానే సూపర్ అన్నా. ఇలాంటి మంచి ఫీల్ ఉన్న సినిమాని ప్రేక్షకులకు అందించినందుకు తనకు అభినందనలు. జీవీ ప్రకాశ్ సంగీతం ఈ చిత్రానికి ఆత్మ. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఆ మ్యూజిక్‌తో అప్రయత్నంగా ప్రేక్షకులకు కళ్లలో నీళ్లు వచ్చేస్తున్నాయి. వాళ్ల స్పందన చూస్తుంటే నా కళ్లు చెమర్చాయి. మా అమ్మాయి మోక్ష కూడా ఈ చిత్రం చూస్తూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎప్పుడో 20ఏళ్ల క్రితం థియేటర్‌కి వచ్చిన వాళ్లు మళ్లీ ఈ సినిమా చూడటానికి థియేటర్‌కి రావడం కూడా చాలా భావోద్వేగానికి గురి చేసింది. నిజంగా ఈ ఆనందం మామూలుది కాదు" అన్నారు."నిన్ను కోరి', 'మజిలి' నన్ను తెలుగు వారి ఇళ్లలోకి తీసుకెళ్తే.. ఈ 'ఇరుముడి' నన్ను వాళ్ల హృదయాల్లోకి తీసుకెళ్లింది. ఈ చిత్రం కోసం మేమంతా ఒక యుద్ధంలా పని చేశాం. సమష్టి కృషి వల్లే ఇంతటి విజయం సాధ్యమైంది. దర్శకుడికి హీరో స్వాతంత్ర్యం ఇస్తే ఇలాంటి మంచి చిత్రాలు వస్తాయి. ఈ సినిమాలో ఇంటర్వెల్‌కి ముందు రవితేజని కొడతారు. 'నన్ను కొడితే అభిమానులు ఒప్పుకుంటారా' అని ఆయన అనుంటే ఇలాంటి చిత్రం వచ్చేది కాదు. మేము కథ చెప్పేటప్పుడు ఎలాంటి లెక్కలేసుకోలేదు. ప్రేక్షకుడికి కథని కనెక్ట్ చేయాలన్న ఉద్దేశంతో పని చేశాం. దీంట్లో మణెమ్మ పాత్రలో నక్షత్ర ఎంతలా జీవించిందో ప్రేక్షకుల రియాక్షన్స్ చెప్తున్నాయి. అలాగే కావేరి పాత్రని ప్రియా చాలా సహజంగా చేసింది" అన్నారు దర్శకుడు శివ నిర్వాణ.నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ మాట్లాడుతూ.. "ఒక సినిమా విడుదలైన రోజున్నరలోనే లాభాల్లోకి రావడం గత 50ఏళ్లలో ఎప్పుడూ జరగలేదని డిస్ట్రిబ్యూటర్లు చెప్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రాన్ని మేము చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. దీనికి ఎదురు లేదు. మరో నాలుగు వారాలు ఇది వెళ్తూనే ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, ప్రియా భవానీ, స్వసిక, విష్ణు శర్మ, అనంత శ్రీరామ్, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.



# వైరల్ ఫీవర్ Vs ఫ్లూ.. లక్షణాల్లో అసలు తేడాలు ఇవే.!



**గమనిక:** లక్షణాలు తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

**జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు కనిపించగానే చాలామంది దాన్ని సాధారణ వైరల్ జ్వరంగా భావిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో అవి ఫ్లూ లక్షణాలు కూడా కావచ్చు. వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు, ఫ్లూకు మధ్య ముఖ్యమైన తేడాలు తెలుసుకుందాం.**

### సాధారణ లక్షణాలు

- జ్వరం
- దగ్గు
- గొంతు నొప్పి
- జలుబు / ముక్కు కారడం
- ఒళ్లు నొప్పులు
- నీరసం / అలసట

జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు కనిపించగానే చాలామంది దాన్ని సాధారణ వైరల్ జ్వరంగా భావిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో అవి ఫ్లూ లక్షణాలు కూడా కావచ్చు. సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్‌కు, ఫ్లూకు మధ్య కొన్ని తేడాలు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లూ లక్షణాలు ఒక్కసారిగా మొదలై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అయితే ప్రతి జ్వరం ఫ్లూ అని చెప్పలేం. అదే సమయంలో ఫ్లూ లక్షణాలను సాధారణ జ్వరంగా కూడా నిర్లక్ష్యం చేయకూడదు.

వైరల్ జ్వరానికి, ఫ్లూకి తేడా ఏంటి?

సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు జ్వరం, అలసట, గొంతు నొప్పి, ముక్కు కారడం, దగ్గు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇవి ఏ వైరస్ సోకింది, వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే దానిపై ఆధారపడి తక్కువగా లేదా ఎక్కువగా ఉండొచ్చు.

ఫ్లూ విషయంలో మాత్రం లక్షణాలు సాధారణంగా ఒక్కసారిగా మొదలవుతాయి. జ్వరం, పొడి దగ్గు, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, గొంతు నొప్పి, ముక్కు కారడం, తీవ్రమైన నీరసం వంటి సమస్యలు ఉండొచ్చు. కొందరిలో దగ్గు రెండు వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం కూడా కొనసాగవచ్చు.

అందుకే జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్రమైన నీరసం, దగ్గు వంటి లక్షణాలు ఒక్కసారిగా ఎక్కువైతే వైద్యులని సంప్రదించడం మంచిది. కేవలం లక్షణాలను చూసి మనకు ఫ్లూ వచ్చిందని స్వయంగా నిర్ధారించుకోకూడదు. ఇతర శ్వాసకోశ వైరస్‌లు కూడా ఇలాంటి లక్షణాలను కలిగించవచ్చు. అవసరమైతే వైద్యులు పరీక్షలు చేయించి కారణాన్ని నిర్ధారిస్తారు.

ఇంట్లో ఎవరికైనా ఫ్లూ లక్షణాలు ఉంటే ఏం చేయాలి?

ఇంట్లో ఎవరికైనా జ్వరం, దగ్గు లేదా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే ముందుగా వారికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి. వీలైనంత వరకు ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేలా చూడాలి. అనారోగ్యంగా ఉన్న వ్యక్తి రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండటం మంచిది. ఇలా చేయడం వల్ల ఇతరులకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గదిలోకి స్వచ్ఛమైన గాలి వచ్చేలా కిటికీలు తెరిచి ఉంచాలి. ఇంట్లో గాలి సరిగా ప్రసరించేలా చూడాలి. ముఖ్యంగా మూసి ఉన్న, రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్త పడాలి.

చేతులు, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా చేతుల పరిశుభ్రత చాలా ముఖ్యం. సబ్బు, నీటితో చేతులను తరచూ శుభ్రంగా కడుక్కోవాలి. దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కును టిష్యూ లేదా మోచేతితో కప్పుకోవాలి. ఉపయోగించిన టిష్యూలను వెంటనే చెత్తలో వేయాలి.

ఇంట్లో తరచుగా చేతులు తాకే డోర్‌నాబ్‌లు, కుళాయిలు, మొబైల్ ఫోన్లు వంటి వస్తువులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడం మంచిది.

అవసరమైతే మాస్క్ ధరించాలి

ఇంట్లో ఎవరికైనా జ్వరం, దగ్గు లేదా ఫ్లూ వంటి లక్షణాలు ఉంటే వారితో సన్నిహితంగా ఉండకుండా జాగ్రత్త పడాలి. అవసరమైన సందర్భాల్లో మాస్క్ ధరించవచ్చు. ముఖ్యంగా రద్దీగా ఉండే లేదా గాలి సరిగా ప్రసరించని ప్రదేశాల్లో మాస్క్ ఉపయోగించడం ద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తి ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. సాధారణ వైరల్ జ్వరమా లేదా ఫ్లూనా అనేది కేవలం లక్షణాలను చూసి కచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా అకస్మాత్తుగా ఎక్కువైతే వైద్యులని సంప్రదించడం సురక్షితం.

### ఎప్పుడు జాగ్రత్తగా ఉండాలి?

**జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్రమైన నీరసం, దగ్గు వంటి లక్షణాలు ఒక్కసారిగా ఎక్కువైతే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది నొప్పులు, వాంతులు, విరేచనాలు తగ్గకపోతే ఆస్తమా, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.**



# నడక, శ్వాస.. కలగలిసి...

నడక, శ్వాస.. కలగలిసి...సోషల్ మీడియాలో ఈమధ్య 'తాయ్ చి వాకింగ్' రీల్స్, వీడియోలూ బాగా ట్రెండ్ అవుతున్నాయి. సులభమైన, తక్కువ శ్రమతో కూడిన ఈ వ్యాయామం శరీరానికీ, మనసుకూ మేలు చేస్తుందంటున్నారు.

'తాయ్ చి' అనేది చైనీస్ యుద్ధ కళ. దీని సూత్రాల ఆధారంగా చేసే మైండ్‌ఫుల్ నడక 'తాయ్ చి వాకింగ్'. చాలా నెమ్మదిగా, ప్రతీ అడుగునూ గమనిస్తూ నడవడం దీని ప్రత్యేకత. ఇందులో శ్వాస, సమతుల్యత, శరీరంపై పూర్తి స్పృహ ముఖ్యం. ఎక్కడైనా, ఎవరైనా వయసుతో సంబంధం లేకుండా దీనిని సాధన చేయొచ్చు.

సరళంగా ఉంటూనే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తోందని, ఒత్తిడితో బాధపడేవారు దీనికి ఆకర్షితులవుతున్నారు. సాధన చేస్తున్నారు.

ఒత్తిడికి గురైనప్పుడు కాసేపు వాకింగ్ చేయాలని పెద్దలు సూచిస్తుంటారు. ఇంటి చుట్టూ చిన్న నడక కావొచ్చు, దగ్గర్లోని పార్కుకు వెళ్లి ప్రశాంతంగా వాకింగ్ చేయడం కావొచ్చు. మొత్తమ్మీద నడక వల్ల ఎన్నో ప్రయోజనాలుంటాయని తాయ్ చి ట్రెండ్ చాటుతోంది. "రోజంతా స్క్రీన్ ముందే ఉండటం వల్ల విపరీతమైన మెడ, నడుము నొప్పులుండేవి. దీంతో తాయ్ చి నడక ట్రై చేశా. రోజూ సాయంత్రం 15–20 నిమిషాలు శ్వాసపై దృష్టిపెడుతూ చేసే ఈ నడక నా మైండ్‌ను రిఫ్రెష్ చేస్తోంది. రాత్రివేళల్లో నిద్ర కూడా బాగా పడుతోంది" అంటూ ఐటీ ఉద్యోగులు తమ అనుభవాలను సోషల్‌మీడియాలో పంచుకుంటున్నారు.

**ఇదీ నడిచే విధానం...**

'తాయ్ చి వాకింగ్' సాధారణ నడకలాంటిది కాదు... దీనికి కొన్ని పద్ధతులున్నాయి. అడుగు వేసేటప్పుడు ముందుగా మడమను (హీల్) నేలపై మోపి, తర్వాత నెమ్మదిగా పాదాన్ని నేలకు ఆన్చాలి. ఇక కాలుపై శరీరపు బరువును పూర్తిగా మోపాకే మరో కాలును ముందుకు వేయాలి. వెన్నెముక తిన్నగా ఉంచి, చేతులను స్వేచ్ఛగా ఊపుతూ శ్వాసపై దృష్టి పెట్టాలి. ఈ విధానంలో నెమ్మదిగా, ఉద్దేశపూర్వకంగా కదులుతూ బరువును పూర్తిగా ఒక కాలు నుంచి మరో కాలుకు ఎలా బదిలీ చేయాలో నేర్చుకుంటారు. అంటే 'బరువైన పాదం, తేలికైన పాదం' అవగాహన దీనిలో ముఖ్యం.

"మీ బరువును మోసే బరువైన పాదానికీ, స్వేచ్ఛగా కదలగలిగే తేలికైన పాదానికీ మధ్య ఉన్న స్పష్టమైన వ్యత్యాసాన్ని గమనిస్తూ నెమ్మదిగా నడక కొనసాగించాలి" అంటారు తాయ్ చి మాస్టర్, 'ద ఫైవ్ సీజన్స్ మెథడ్' రచయిత్రీ లెడా ఇలియట్. "మనం ప్రతీ అడుగునూ అవగాహనతో, ఉద్దేశపూర్వకంగా వేసినప్పుడు అర్థవంతమైన మార్గాన్ని సృష్టించుకుంటాం. ఈ విధంగా తాయ్ చి నడక మన జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది సురక్షితమైనదే. అయితే ప్రారంభ దశలో ఉన్నవారు ఒకేసారి ఎక్కువగా చేయకుండా జాగ్రత్త తీసుకోవాలి" అని సూచిస్తారామె.

కాళ్లపై ఒత్తిడి పడకుండా నడుస్తారు కాబట్టి మోకాళ్ల నొప్పులు, కీళ్ల వాతం ఉన్నవారికి ఉపశమనంగా ఉంటుంది.

ఈ నడకతో కండరాల బలం పెరగడం వల్ల.. వయసు మళ్లినవారు అదుపు తప్పి కిందపడిపోయే ప్రమాదం తగ్గుతుంది.

నడకకు ధ్యానం జత చేరడం వల్ల మానసిక ఒత్తిడీ, ఆందోళన తగ్గి నాడీ వ్యవస్థ మెరుగవుతుంది.

వెన్నెముకను నిటారుగా ఉంచి నడవడం వల్ల శరీర భంగిమ మెరుగుపడి, నడుము నొప్పులు తగ్గుతాయి.

తక్కువ శ్రమతో శరీరమంతటా రక్తప్రసరణ సరిగ్గా జరుగుతుంది.

గూగుల్, సోషల్‌మీడియా వేదికల్లో ఇటీవల 'స్లో ఫిట్‌నెస్', 'తాయ్‌చి వాకింగ్ ఫర్ సీనియర్స్' అనే సమాచారం కోసం వెదుకుతున్న వారి సంఖ్య 40 శాతానికి పైగా పెరిగింది. రోజూ 20 నిమిషాల ధ్యానపూర్వక నడక వల్ల శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలో 20–25 శాతం తగ్గుదల కనిపిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. భారతీయ ఆయుష్, వెల్‌నెస్ రంగాలు కూడా ఆక్యుప్రెజర్, యోగాలతో పాటు 'జెంటిల్ మూవ్‌మెంట్ థెరపీ' కింద తాయ్ చి సూత్రాలను



# ఒంటరితనం గుండె ఆరోగ్యానికి ప్రమాదమా?

గుండె ఆరోగ్యం అంటే కేవలం కొలెస్ట్రాల్, రక్తపోటు లేదా రోజుకు ఎన్ని అడుగులు నడిచామన్నది కాదు. మన మానసిక ఆరోగ్యం, ఇతరులతో మనకున్న సంబంధాలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ధూమపానం, అతిగా ప్రాసెస్ చేసిన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం, ఒంటరితనం, దీర్ఘకాలిక ఒత్తిడి వంటివి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అంటున్నారు.

ఒంటరితనం గుండె ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?

ఒంటరితనం అంటే ఇంట్లో ఒంటరిగా ఉండటం మాత్రమే కాదు. మనసుకు దగ్గరైన వారితో మాట్లాడే అవకాశం లేకపోవడం, ఇతరులతో అనుబంధం లేకపోవడం కూడా ఒంటరితనంలోకి వస్తాయి. ఎక్కువ కాలం ఇలా ఒంటరిగా ఉంటే ఒత్తిడి పెరగడం, నిద్ర సరిగా లేకపోవడం, శారీరక శ్రమ తగ్గడం వంటి సమస్యలు రావచ్చు. ఇవన్నీ పరోక్షంగా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. పరిశోధనల్లోనూ దీర్ఘకాలిక ఒంటరితనం, సామాజికంగా ఇతరులకు దూరంగా ఉండటం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశం ఉందని తేలింది.

గుండె ఆరోగ్యం కోసం గుర్తుంచుకోవాల్సిన విషయాలు

ధూమపానం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి.

అతిగా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించాలి.

రోజూ శారీరకంగా చురుకుగా ఉండాలి.

ఒంటరితనాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇతరులతో బంధాలు కొనసాగించాలి.

దీర్ఘకాలిక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి.

ఒంటరితనం ఒక్కటే గుండె జబ్బులకు కారణమవుతుందని కచ్చితంగా చెప్పలేం. గుండె జబ్బుల ముప్పుపై వయసు, వంశపారంపర్యం, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్, ధూమపానం, ఆహారం, శారీరక శ్రమ వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అయితే గుండె ఆరోగ్యం కేవలం ఆహారం, వ్యాయామంపైనే ఆధారపడదు. మానసిక ఆరోగ్యం, ఒత్తిడిని నియంత్రించుకోవడం, కుటుంబ సభ్యులు, స్నేహితులతో మంచి సంబంధాలు కొనసాగించడం కూడా మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమే.

# డయాబెటిస్ ఉన్నవారు సీతాఫలం తినవచ్చా?

సహజ రుచి ఆరోగ్యానికి మంచిది



సహజ పండు.. సరైన మోతాదులో తింటే ఆరోగ్యానికి మేలే!

### సీతాఫలం – పోషకాల నిధి

సీతాఫలం.. తియ్యటి రుచితో ఉండే ఈ పండులో శరీరానికి అవసరమైన పలు పోషకాలు ఉంటాయి.

- C విటమిన్–సి
- B6 విటమిన్–బి6
- పీచు పదార్థం
- Mg మెగ్నీషియం
- K పొటాషియం
- Fe ఐరన్
- యాంటీఆక్సిడెంట్లు

**సీతాఫలం తినడం వల్ల శరీరానికి కొన్ని పోషకాలు అందుతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా తోడ్పడవచ్చు.**

### మధుమేహం ఉన్నవారు సీతాఫలం తినవచ్చా?

**సీతాఫలం గ్లైసెమిక్ ఇండెక్స్ సుమారు 54-55 మధ్య ఉంటుందని చెబుతారు. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.**

అందుకే మధుమేహం ఉన్నవారు సీతాఫలాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉందని చెప్పలేం. అయితే మితంగా తీసుకోవడం ముఖ్యం. ఒకేసారి ఎక్కువ మోతాదులో తినకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది.

మితంగా తినడం -- మంచిది
అధికంగా తినడం -- హానికరం

### గమనించాల్సిన విషయం

**సీతాఫలంలో సహజ చక్కెర, కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి.**



### ఎక్కువగా తింటే:

**రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగవచ్చు**
**అదనపు కేలరీలు చేరి బరువు పెరగడానికి అవకాశం**
**మధుమేహ నియంత్రణపై ప్రభావం**

### ఎంత మోతాదులో తినాలి?

- ఒకేసారి రెండు సీతాఫలాలు తినడం కంటే తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది.
- ఆ రోజులో తీసుకునే ఇతర కార్బోహైడ్రేట్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.
- సీతాఫలాన్ని మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.
- మీ ఆరోగ్య పరిస్థితి, రక్తంలో చక్కెర స్థాయిలను బట్టి వైద్యుని సూచన తీసుకోవడం ఉత్తమం.

**మితంగా తినండి.. ఆరోగ్యంగా జీవించండి!**

# కాఫీ తాగితే కొవ్వు తగ్గుతుందా? అధ్యయనంలో ఆసక్తికర విషయాలు



ఫిన్లాండ్‌లోని ఓలు విశ్వవిద్యాలయ పరిశోధకులు 1966 నార్తర్న్ ఫిన్లాండ్ బర్త్ కోహోర్ట్‌కు చెందిన 46 ఏళ్ల వయసున్న 2,264 మంది ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించారు. వారి కాఫీ వినియోగం, శరీర కొవ్వు, కండరాల పరిమాణం తదితర అంశాలను పోల్చి ఈ విషయాలను గుర్తించారు.

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఎక్కువ, తక్కువ కాఫీ తాగే వర్గాల మధ్య దీవీ×లో పెద్దగా తేడా కనిపించలేదు. దీవీ× అంటే ఎత్తు, బరువు ఆధారంగా శరీర బరువు స్థితిని అంచనా వేసే కొలమానం. అయితే శరీరంలో కొవ్వు ఎంత ఉంది, కండరాలు ఎంత ఉన్నాయి అనే విషయాన్ని దీవీ× ఖచ్చితంగా చెప్పదు. అందువల్ల ఒకే దీవీ× ఉన్న ఇద్దరి శరీరాల్లో కొవ్వు, కండరాల పరిమాణం వేర్వేరుగా ఉండొచ్చు.

**కాఫీ నిజంగా కొవ్వును కరిగిస్తుందా?**

కాఫీలో ఉండే కెఫిన్ నాడీ వ్యవస్థపై, అలాగే శరీరం శక్తిని వినియోగించే విధానంపై ప్రభావం చూపుతుంది. కెఫిన్ వల్ల శరీరంలో శక్తి ఖర్చు కొంత పెరగడం, ఆకలిలో మార్పులు రావడం, జీవక్రియపై ప్రభావం పడటం వంటివి జరగొచ్చని గతంలో జరిగిన పరిశోధనలు సూచించాయి.

తాజా అధ్యయనం కూడా ఎక్కువగా కాఫీ తాగే అలవాటుకు సన్నగా ఉండే శరీర నిర్మాణానికి మధ్య సంబంధం ఉన్నట్లు వెల్లడించింది. అయితే కాఫీ తాగడం వల్లే శరీరంలోని కొవ్వు తగ్గుతుందని ఈ అధ్యయనం నిర్ధారించలేదు. పరిశోధకులు ఒక నిర్దిష్ట సమయంలో వ్యక్తుల కాఫీ తాగే అలవాట్లు, ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను మాత్రమే పరిశీలించారు. అందువల్ల కాఫీ తాగడం వల్లే కొవ్వు తగ్గిందని కచ్చితంగా చెప్పలేమని పరిశోధకులు స్పష్టం చేశారు.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# రసరమ్యంగా భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన













**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:** ఉత్తరా సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కుమారి కె. ఆర్. భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్రం ప్రదర్శన ఆదివారం రాత్రి రవీంద్రభారతి లో రసరమ్యంగా ప్రదర్శించారు. 'అభినయ కళారత్న' గురు గీతా గణేశన్ శిష్యురాలు కుమారి కె. ఆర్. భావికారెడ్డి ఏడేళ్ల వయసులో భరతనాట్య శిక్షణను ప్రారంభించి, పదేళ్లుగా శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందుతున్నారు. అరంగేట్రంలో సంప్రదాయ భరతనాట్య మార్గాన్ని అనుసరిస్తూ నృత్తం, అభినయం, భక్తి భావాల సమ్మేళనంతో విభిన్న నృత్యాంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా పుష్పాంజలి, గణపతిని స్తుతించే మదగజ ముఖనే, ప్రధాన అంశంగా తమిళ పదవర్ణం "మోహమాయినేన్" ప్రదర్శించింది.

అనంతరం రామాయణంలోని పలు ఘట్టాలను ఆవిష్కరించే "రాజీవ నేత్రాయ", శ్రీకృష్ణుడు, రాధ, గోపికల హోలీ వేడుకలను వర్ణించే మరాఠీ కృతి "ఆజ్ గోకుల", కన్నడ జావళి "సాకో నిన్న స్నేహ"లను భావికా ప్రదర్శించారు.

ఉత్సాహభరితమైన తిల్లానాతో నృత్య ప్రదర్శన ముగిసిశీది.

సంస్కృతం, తమిళం, మలయాళం, మరాఠీ, కన్నడ భాషలకు చెందిన కృతులతో రూపొందించిన ఈ ప్రదర్శన భరతనాట్యంలోని నృత్త వైభవం, అభినయ సౌందర్యం, భక్తి భావనతో పాటు భారతీయ సంగీత--సాహిత్య వైవిధ్యాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమానికి గురు శ్రీమతి గీతా గణేశన్ నట్టువాంగం, గాత్ర సహకారం అందించగా, కె. రాజగోపాల చారి మృదంగం, ఆర్. దినకర్ వయోలిన్, జె. దత్తాత్రేయ వేణువు, ఆర్. శ్రీకాంత్ తబలాపై సంగీత సహకారం అందించారు.

# జలసిరి..భవిష్యత్తుపై గురి



## నీటి సరఫరా ప్రణాళికలపై జలమండలి కసరత్తు


హైదరాబాద్: నగర పరిధి విస్తరిస్తుండటం, జనాభా పెరుగుదలకు అనుగుణంగా పటిష్ఠ నీటి భద్రత అంశంపై జలమండలి దృష్టి సారించింది. ప్రస్తుతం నగరానికి రోజూ 650 ఎంజీడీల నీరు అవసరం కాగా.. ప్రస్తుతం 550 ఎంజీడీలు సరఫరా అవుతోంది. 2015 గోదావరి జలాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు అదనంగా నగరానికి నీరు రాలేదు. జలమండలి పరిధి దాదాపు రెట్టింపుకాగా జనాభా కూడా భారీగా పెరిగింది. ఇదే సమయంలో భూగర్భజలాలు తగ్గుతుండటంతో నీటికి భారీగా డిమాండ్ పెరుగుతోంది. గోదావరి రెండు, మూడుదశలు వచ్చే ఏడాది డిసెంబరు ఆఖరు నాటికి పూర్తయితే అదనంగా 301 ఎంజీడీల నీరు అందుబాటులోకి వస్తుంది. 2030 వరకు తాగునీటి అవసరాలను తీరుస్తుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా ప్రణాళికలపై కసరత్తు చేస్తోంది.

వంద శాతం శుద్ధి లక్ష్యంగా..

2035 నాటికి నగర జనాభా 1.73 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసి అప్పటికి కృష్ణా నాలుగోదశ ద్వారా మరో 172 ఎంజీడీల నీటిని అందుబాటులోకి తెచ్చుకోవాల్సి ఉంటుందని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నగరంలో భారీగా ఏర్పడుతున్న మురుగునీటిని వంద శాతం శుద్ధి లక్ష్యంగా ఎస్టీపీలను ఏర్పాటు చేస్తోంది. శుద్ధి చేసిన మురుగు జలాలను పునర్ వినియోగంపై పక్కా ప్రణాళికలు రూపొందిస్తోంది. భారీగా నీటి డిమాండ్ ఉండే ఫ్యూచర్ సిటీకి, చందన్‌వెల్లి పారిశ్రామికవాడ అవసరాలకు సరఫరాకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇదే దిశగా నగరం చుట్టుపక్కల పారిశ్రామిక అవసరాలకు, తాగునీటేతర అవసరాల డిమాండ్‌ను అంచనా వేసి నీటిని సరఫరా చేయనుంది. ఇప్పటికే ఉస్మాన్‌సాగర్ కాండ్యూట్ స్థానంలో కొత్త కాండ్యూట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

# భారతదేశంలో పత్రికల ప్రస్థానం..

# 'ఫోర్త్ ఎస్టేట్' గా జర్నలిజం ఆసక్తికరమైన చరిత్ర!



ప్రజాస్వామ్యానికి 'నాలుగో స్థంబం' (ఫోర్త్ ఎస్టేట్) అయిన పత్రికల ప్రస్థానం వెనుక ఎంతో చరిత్ర, బ్రిటిష్ పాలకుల కాలంలో సాగిన సుదీర్ఘ పోరాటం ఉంది. మన దేశంలో పత్రికలు తొలి రోజుల్లో ఎలా పుట్టాయి? బ్రిటిష్ వారి కఠినమైన ఆంక్షలు, సెన్సార్‌షిప్‌లను తట్టుకుంటూ స్వతంత్ర పోరాటంలో జర్నలిజం ఎలాంటి అద్వితీయమైన పాత్ర పోషించిందనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం! మీఘ్స్త్రుఖఓఅఅవం

ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించి ప్రజలను చైతన్యవంతులుగా చేసి వారిలో జాతీయ అభిమానాన్ని పెంపొందించడంలో పత్రికలు అద్వితీయమైన పాత్రను పోషిస్తాయి.

మధ్యయుగంలో మొగలుల పరిపాలనకాలంలో అక్బరాత్ పేరుతో వెలువడే పత్రికలు వాఖ్యనవీస్ అనే ఉద్యోగులు నిర్వహించేవారు.

లార్డ్ మెకాలే బ్రిటన్ పార్లమెంటులోని గ్యాలరీలో కూర్చున్న పత్రికా విలేకరులను ఫోర్త్ ఎస్టేట్?గా అభివర్ణించాడు. అప్పటినుంచి పత్రికలు, విలేకరులను ఫోర్త్ ఎస్టేట్ అనే మాట వాడుకలోకి వచ్చింది.

1780, జనవరిలో తొలి వార్తాపత్రిక బెంగాల్ గెజిట్ అనే వారపత్రికను జేమ్స్ అగస్టీన్ హిక్కీ ప్రారంభించాడు. ఈ పత్రిక హిక్కీ గెజిట్?గా ప్రసిద్ధి పొందింది.

వార్ హేస్టింగ్స్?కు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు హక్కీని అరెస్టు చేయడంతో 1782లో పత్రిక ప్రచురణ ఆగిపోయింది.

ఇండియన్ వరల్డ్ అనే పత్రికను డూనే స్థాపించాడు. ఇతనికి కారన్ వాలీస్?కు మధ్య విభేదాలు వచ్చాయి. ఆ తర్వాత కాలంలో డూనే ఇంగ్లండ్ వెళ్లిపోయాడు.

1784లో కలకత్తా గెజిట్ అనే పత్రిక ప్రారంభమైంది. ఇదే క్రమంగా బెంగాల్ ప్రభుత్వ అధికారిక గెజిట్?గా రూపొందింది.

1799లో వెల్లస్లీ కాలంలో పత్రికల మీద సెన్సార్ విధించారు. అన్ని పత్రికల సంపాదకుల పేర్లు, ముద్రకుల పేర్లను ప్రచురించాలని ఆదేశించారు.

1818లో లార్డ్ హేస్టింగ్స్ పత్రికలపై గల సెన్సార్?షిప్?ను తొలగించాడు.

తొలి ప్రాంతీయ భాషా పత్రిక బెంగాలీలో సమాచార దర్పణ్ పేరిట 1818లో స్థాపితమైంది. దీని స్థాపకులు విలియం వార్డ్, విలియం కారే, జాషువా మార్ష్మన్.

భారతదేశంలో పత్రికల పరిస్థితి అంచనా వేయడానికి సర్ థామస్ మన్రోను నియమించారు. దేశంలోని ఆంగ్ల పత్రికల వల్ల ప్రమాదం లేదని భావించినా సెన్సార్ కొనసాగించాలని సూచించాడు. అతని నివేదికను అనుసరించి రెగ్యులేషన్ ఆఫ్ 1823 చట్టం చేశారు.

ఈ చట్టాన్ని అనుసరించి లైసెన్స్ లేకుండా ఏ పత్రికను కూడా స్థాపించరాదని, ప్రచురించిన పత్రికలు, పుస్తకాలు ప్రభుత్వానికి దాఖలు పరచుకోవాలని ఆదేశించారు.

1835లో చార్లెస్ మెట్?కాఫ్ గవర్నర్ జనరల్?గా నియామకమైన పత్రికలకు స్వేచ్ఛను ప్రతిపాదించాడు. ఈ చర్యను ఖండిస్తూ కంపెనీ ప్రభుత్వం మెట్?కాఫ్??ను వెనక్కి పిలిపించింది.

1835 నుంచి 1857 మధ్యకాలంలో భారతీయ పత్రికలు స్వేచ్ఛను అనుభవించాయి. 1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంగా పత్రికలపై మళ్లీ ఆంక్షలు విధించారు. తిరుగుబాటు ముగియడంతో ఆంక్షలు రద్దయ్యాయి.

ప్రాంతీయ భాషా పత్రికల చట్టం 1878 చట్టాన్ని లార్డ్ లిట్టన్ ప్రవేశపెట్టాడు. దీన్నే గాగింగ్ యాక్ట్ (నోరు నొక్కే చట్టం) అని కూడా అంటారు.

ఈ చట్టం ద్వారా పత్రికా యజమానులు ప్రభుత్వానికి ధరావతు చెల్లించాలి. ప్రభుత్వాన్ని విమర్శించి రాసే పత్రికలకు చెందిన ఆస్తులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఇచ్చారు.

భారతీయ భాషా పత్రికలకు మాత్రమే ఈ షరతులు విధించడంతో శిశకుమార్ ఘోష్ స్థాపించిన అమృత బజార్ అనే బెంగాలీ పత్రిక తెల్లారేసరికి ఆంగ్ల పత్రికగా వీధుల్లో ప్రత్యక్షమైంది. బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం సందర్భంగా న్యూస్ పేపర్ చట్టం 1908 ప్రవేశ పెట్టారు. దీని ఫలితంగా యుగాంతర్, సంధ్య, వందేమాతరం వంటి తీవ్రవాద పత్రికలు నిలిచిపోయాయి.

ఇండియన్ ప్రెస్ చట్టం -- 1910 పత్రికలు చెల్లించాల్సిన ధరావతు పెంచారు.

ఈ చట్టం ద్వారా భారతీయ పాలకులు, న్యాయమూర్తులు, పబ్లిక్ సర్వెంట్లు రక్షణ పరిధిలోకి వచ్చారు.

ఇండియన్ ప్రెస్ ఆర్డినెన్స్ ఆఫ్ 1930 ద్వారా అఫెన్స్ అనే పదానికి విస్తృత అర్థం ఇచ్చారు.

ఇండియన్ ప్రెస్ చట్టం 1931 శాసనోల్లంఘనోద్యమాలకు సంబంధించి పత్రికల పాత్ర దెబ్బ తీయడానికి ఈ చట్టం చేశారు.

# ఓనం వేడుక..

# సంస్కృతుల కానుక

**ఉత్సాహంగా కేరళవాసుల పండగ**

**మలయాళీలతో కలిసి సందడి చేస్తున్న నగరవాసులు**

**నృత్యాలు చేస్తున్న యువతులు**

హైదరాబాద్: బహుళ సంస్కృతికి అద్దం పట్టే భాగ్యనగరికి ఓనం కళ వచ్చింది. ఈనెల 26న ఓనం పండగలో ముఖ్యమైన వేడుకైన తిరుఓనం నిర్వహించనున్నారు. కొన్ని రోజులుగా సికింద్రాబాద్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో రోజుకో వేడుకతో సందడి చేస్తున్నారు. నగర సంప్రదాయాలను మేళవిస్తూ.. కేరళ సంస్కృతికి పెద్దపీట వేస్తూ స్థానికులనూ వేడుకల్లో పాలుపంచుకునేలా చేస్తున్నారు. పూలతో రంగవల్లులు ఆవిష్కరించి, మహాబలి చక్రవర్తిని స్వాగతిస్తూ వేడుక నిర్వహిస్తారు. ' కేరళలో 10 రోజుల పాటు నిర్వహించుకునే ఓనం వేడుకలను నగరంలోనూ కమ్యూనిటీల వారీగా ఒక్కో రోజు చేసుకుంటున్నాం. ఇక్కడ నిర్వహించే బతుకమ్మతో చాలా పోలికలు ఉండటంతో స్థానికులు పండగలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మాకు ఎంతో ఆనందంగా ఉంటుంది' అని కంటోన్మెంట్‌కు చెందిన సోమన్ నాయర్ తెలిపారు.

**పూల పండగ.. ప్రసాదాలే విందుగా..**

'మేం నిర్వహించే పూక్కళం(పూలతో రంగవల్లి) తెలంగాణలోని బతుకమ్మను గుర్తు చేస్తుంది. పూల రంగవల్లికను వేసి.. చుట్టూ సంప్రదాయ నృత్యాలు చేస్తాం. ఈ నృత్యాల తీరునే 'తిరువాతిరకళి' అంటాం' అని సికింద్రాబాద్‌కు చెందిన హరితవిజయన్ వివరించారు.



బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ తిరిగినట్లే ఈ వేడుక ఉండటంతో అపార్టుమెంట్లు, కమ్యూనిటీ హాళ్లలో చేసే ఓనం వేడుకల్లో స్థానికులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సమానత్వానికి సూచికగా వేడుక చేసుకుంటామని సోమన్ వివరించారు.

**పూలతో వేసిన రంగవల్లులు**

**తీరొక్క ప్రసాదాలు**



ఓనం సధ్యగా పేర్కొనే ప్రసాదాలు నోరూరిస్తాయి. పూర్తి శాకాహారంతో చేసే ఈ ప్రసాదాలను మహాబలికి సమర్పించి.. అతిథులతోపాటు ఇంటిల్లిపాది స్వీకరిస్తారు. ఇందులో పాయసాలు ఎక్కువ. అందుకే నగరంలో ఎక్కువగా చేసే ఖీర్, సేమియా ఆ ప్రసాదాల్లో చోటుదక్కించుకున్నాయి. ఎన్ని రకాల మిఠాయిలు చేరినా.. పాలడ, ప్రథమన్ అనే కేరళ శైలి పాయాసం మాత్రం తప్పక ఉంటుంది.

# ఎమోజీ సీక్రెట్ కోడ్‌లు కనిపెట్టండి!

# తల్లిదండ్రులకు పోలీసుల అలర్ట్



సామాజిక మాధ్యమాలు వచ్చాక సుదీర్ఘ వాక్యాలు కనుమరుగైపోయాయి. పెద్ద పెద్ద వాక్యాలకు సంక్షిప్త రూపాలు వచ్చేశాయి. ఎమోజీల కారణంగా ఇప్పుడా చిన్నచిన్న పదాలూ దాదాపు అంతరించిపోయాయి. ఏ భావానికైనా ఎమోజీనే సమాధానమవుతోంది. అయితే, ఎమోజీల రూపంలో తమ పిల్లలు వినూత్నంగా చాట్ చేస్తున్నారనుకుంటే పొరపాటే అంటున్నారు సైబరాబాద్ పోలీసులు. ఎమోజీల వెనుక దాగి ఉన్న కోడ్ భాషను అర్థం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.

పిల్లలు రోజువారీ చాటింగ్‌లలో సాధారణంగా వాడే కొన్ని పండ్లు, సంకేతాల ఎమోజీలను ఆన్‌లైన్ నేరస్థులు లైంగిక సంభాషణలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగిస్తుంటారని సైబర్ పోలీసులు చెబుతున్నారు. పిల్లలను లోబరుచుకోవడానికి, వారిని మోసగించి లైంగిక వేధింపులకు గురిచేయడానికి ఇలా సంభాషిస్తుంటారని తెలిపారు. కాబట్టి పిల్లలు ఆన్‌లైన్‌లో ఎవరితో మాట్లాడుతున్నారు? ఏం మాట్లాడుతున్నారో తెలియాలంటే ఈ ఎమోజీల అర్థాలు కూడా తెలుసుకోవడం ముఖ్యమని చెబుతున్నారు. ఎమోజీ కోడ్ లాంగ్వేజ్‌పై అవగాహన పెంచుకోవాలంటూ కొన్ని ఎమోజీలు, వాటి అర్థలను సైబరాబాద్ పోలీసులు విడుదల చేశారు. అవి ఇవీ..

తెలంగాణ
ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



# ఆకట్టుకున్న.. ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వినోదాల విందు...







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 25 :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో (ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ హైదరాబాద్) ఆధ్వర్యంలో "వినో దాల విందు శీర్షికన రవీంద్రభారతిలో నిర్వహించిన కామెడీ షో ఆకట్టుకుంది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ హాస్య నటుడు, ఎం.వి సుబ్రహ్మ ణ్యం, కళాకారులు ఎం.వి రమణ, ఎల్ఎస్ఆర్ మూర్తి, కె.కోటేశ్వర రావు, మోహన్ కృష్ణ, శారద, జి. వి.లక్ష్మి, కామెడీ స్కిట్స్ లు చం దా, మతిమరుపు, ఉత్తరం, విడా కులు, పని మనిషి, కొలంబస్, ఆర్టీసీ బస్సు, డాక్టర్ స్కిట్, ఆధార్ కార్డు తదితర స్కిట్స్ ప్రదర్శించి నవ్వులు పూయించారు. ఈ సంద ర్భంగా ముందుగా ప్రజ్ఞ, శ్రీశారద కూచిపూడి డాన్స్ అకాడమీ చిన్నారులు గానవి, శ్రీవిద్యా, సాంబావి, అబ్బుల్ పఖి, ప్రీతీ శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించి అలరించారు. హరి, రాధారాణి పలు గీతాలను మధురంగా గానం చేశారు. అనంతరం జరిగిన సభ కార్యక్ర మానికి భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, డీడీ యా దగిరి హెచ్ఒడి కె.కామేశ్వరి, ప్రోగ్రాం ఎగ్జి క్యూటివ్ డిడి యాదగిరి చింతా సూర్య నారాయణల చేతుల మీదుగా కళాకారు లకు మెమొంటో, బహుమతులు అంద జేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు ప్ర ముఖులు, కళా కారులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో వైభవంగా 'సృజనోత్సవ్-2026' ముగింపు సభ

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**

స్వర మహతి కళా పరిషత్, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కళలు, సంస్కృతి పోటీలు 'సృజనోత్సవ్-2026' ముగింపు సభ రవీంద్రభారతిలో నిర్వహించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీలలో అనేక మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు అవార్డులను ప్రధానం చేశారు.
అనంతరం కళాకారుల ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.














# ఆకట్టుకున్న దక్షిణ భారత నృత్యోత్సవం

**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 22:**

కర్ణాటకకు చెందిన ప్రసిద్ధ 'కల్పశ్రీ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్ట్' తమ 37వ వార్షికోత్సవ వేడుకలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో ఘనంగా నిర్వహించారు.

నృత్యోత్సవంలో దక్షిణ భారత దేశానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. సాంప్రదాయ కళలను ప్రోత్సహించడం, తరతరాల నాట్య ప్రాశస్త్యాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ నాట్య గురువు వసుమర్తి శేషుబాబు తెలిపారు. అనంతరం కళాకారులను అభినందించి సత్కరించారు




















# జపాన్ దేశ నగోయా నగర "ఫికో" ప్రతినిధుల బృందం హైదరాబాద్ నగర పర్యటన.



**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 22:**

"భారత్, జపాన్ దేశ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగడం అపూర్వమైన విషయమని రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉప సంచాలకురాలు జి. వసుంధర అన్నారు. "వివిధ దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక మైత్రి కి, స్నేహ సంబంధాలకు స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయడం అభినందనీయమన్నారు. జపాన్ లోని నగోయా నగరంతో పాటు ఇతర ప్రాంతాలనుంచి నుంచి 8 మంది ప్రతినిధుల బృందం నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శనివారం ఫ్రెండ్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆర్గనైజేషన్ యశీగ్ మైండ్స్ అంతర్జాతీయ సేవాసంస్థలు సంయుక్తంగా నిర్వహించిన సత్కార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జపాన్ బృంద సభ్యులు కజుహిరో నగాయి, అసాహి నగాయి, తాకేఅకీ హోండా, గోషిమా జుంజి, సాయేకి సోనోకో, స్మిత్ ఆమంద, కానో నోరియో, ఫుకుదా సుతోము లను సత్కరించారు. ఫికో, హైదరాబాద్ అధ్యక్షుడు డా. ఉపేందర్ రెడ్డి జపాన్ ప్రతినిధులను పరిచయం చేస్తూ.. తమ సంస్థ బాలబాలికల కోసం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా జపాను దేశ ప్రతినిధులు.. ప్రభుత్వ బాలల పాఠశాల, త్రిశూలపార్కు , బొల్లారం, గ్రామ భారతి ఆశ్రమ పాఠశాల మర్రిగూడెం, దత్తయిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలకు స్కాలర్ షిప్ లు, బహుమతులు అందజేశారు. యంగ్ మైండ్స్ రీజినల్ అధ్యక్షుడు కె. చక్రపాణి సభకు అధ్యక్షత వహించి, సంస్థ నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. యంగ్ మైండ్స్ అంతర్జాతీయ సభ్యులు వేమరాజు విజయ కుమార్ సభకు స్వాగతం పలికారు. యంగ్ మైండ్స్ నాయకులు, సభ్యులు బి. వి. నారాయణరావు, అపూర్వ స్వాతి, యు. హెచ్. హరినాథ్ బాబు, రవీంద్ర, వి. రమాదేవి, బి. విశాలాక్షి, జెబివి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ కర్ణాటక సంగీతం లో హంస ధ్వని రాగం విశిష్టమైంది

శాస్త్రీయ కర్ణాటక సంగీతం లో హంస ధ్వని రాగం విశిష్టమైంది అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సంగీత విభాగం ప్రొఫెసర్ ఆచార్య పావని దుడ్డు అన్నారు ఈ రాగం పేరిట శిక్షణా శిబిరం శాస్త్రీయ సంగీతం లోని మెలకువలు అవగాహన కోసం ఏర్పాటు సదుద్దేశం అని అభినందించారు ఈ నెల 29 వ తేదీన ఆన్ లైన్ లో హంస ధ్వని పేర సంగీతం పై విశ్లేషణ, పరిశోధన అంశం ఎంపిక సమాచార సేకరణ విధానం వంటి అంశాలపై శిక్షణ శిబిరం నిర్వాహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు వేమరాజు విజయ కుమార్ తెలిపారు సంగీత రంగం లో ప్రవేశించే వారికి ఈ శిక్షణా శిబిరం ఉపయుక్తం అని చెప్పారు డాక్టర్ పావని శిక్షణా శిబిరం లో మార్గ దర్శనం చేస్తారు ఇందుకు సంబంధించిన గోడ పత్రిక ను నవ్య నాటక సమితి కార్యాలయం లో విజయ కుమార్ సమన్వయ కర్తలు సుధా మాల డాక్టర్ ఇందిరా హేమ తో కలిసి ఆవిష్కరించారు వేమరాజు రామా దేవి శృతి వారణాసి యశస్వినీ పాల్గొన్నారు



*సోమవారం నాడు నవ్య నాటక సమితి "హంసధ్వని" శిక్షణా శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన డా. దుడ్డు పావని, వేమరాజు విజయ కుమార్, నిష్ఠల సుధామాల తదితరులు.*

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136